జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

రంగారెడ్డి | సోమవారం 20 జనవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 293 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పుర్నిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

59th SHOWROOM

Lalithaa®
బంగారం • వజ్రం • వెండి

# మీ ఆశీస్సులతో తునిలో !

## బ్రహ్మాండమైన ప్రారంభోత్సవం

ఇకపై తునిలో అధిక తరుగులో నగలు కొని డబ్బులు వృధా చేయకండి!
లలితాలో తక్కువ తరుగుకే నగలు కొని లబ్ధి పొందండి!

ఈరోజు (20-01-2025) ఉ॥ 10.05 గం.లకు
4-13-26, మార్కెట్ మెయిన్‌రోడ్, వార్డు నెం.9. ఫోన్: 89259 90415 / 16.

స్వాగతం.. సుస్వాగతం!

షోరూంను ప్రారంభించువారు


శ్రీ. యనమల రామకృష్ణుడు గారు,
ఎమ్మెల్సీ, ఆంధ్రప్రదేశ్.


శ్రీమతి. వంగలపూడి అనిత గారు,
హోంశాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్.


శ్రీ. తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ గారు,
ఎంపీ, కాకినాడ.


శ్రీమతి. దివ్య యనమల గారు,
ఎమ్మెల్యే, తుని.


శ్రీమతి. ఏలూరి సుధాబాలు గారు,
కౌన్సిలర్ & ఛైర్‌పర్సన్, తుని.


శ్రీ. బుద్ధిగ వెంకట ధారేష్ గారు,
కౌన్సిలర్, తుని.




### కాస్త వినండి.. రెండు ముక్కలు మీతోటి..!

తుని మరియు చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు నమస్కారం. ఈ సంతోషకరమైన సమయంలో మీ కుటుంబ సభ్యుడిగా మీతో రెండు ముక్కలు చెప్పాలనుకుంటున్నా. మీకే తెలుసు బంగారం అంటే సాధారణమైన విషయం కాదు. నగలు కొనేటప్పుడు చాలా జాగ్రత్త అవసరం. అచ్చొచ్చిన చోటని, ఎన్నో సంవత్సరాలుగా ఒకే చోట కొంటున్నామనే ఉద్దేశంతో అధిక ధరకు, అధిక తరుగుకు నగలు కొనడం కరెక్టు కాదు. నేను పేదరికంలో పుట్టి పెరిగినందువల్ల డబ్బు విలువ నాకు బాగా తెలుసు. ఎన్నో ఏళ్లపాటు కష్టపడి సంపాదించిన డబ్బుతో మనం నగలు కొంటున్నాం కదండి. మరి అలాంటి డబ్బును వృధా చేయవచ్చా? తెలివైన నిర్ణయంతో నగలు కొనండి.

లలితా జ్యువెల్లరిలోనే నగలు కొనాలని చెప్పడం లేదు. లలితాలో మీకు నచ్చిన నగకు ఎస్టిమేట్ స్లిప్, ఫొటో తీసుకోండి. నాలుగైదు షోరూంలలో ధరలు పోల్చండి. ఎక్కడ ధర తక్కువో అక్కడే కొనండి. ఇలా పోల్చిచూడమని ఇతర నగల షోరూంలు చెప్పిన దాఖలాలు ఉన్నాయా?.. అదే మా పారదర్శకత ! తుని ప్రజలతో నాకు మరింత అనుబంధం ఉంది. తెలుగుతనం ఉట్టిపడే ఈ ప్రాంతంలో మా కొత్త షోరూంను ప్రారంభించడం ఆనందంగా ఉంది. సుస్వాగతం!

డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్

## ప్రారంభోత్సవ ఆఫర్

జనవరి 20 – ఫిబ్రవరి 28

అన్ని బంగారు నగలపై
మార్కెట్ కంటే మా తక్కువ తరుగులో ఇంకా 2% తగ్గింపు

వజ్రాభరణాలు
క్యారెట్‌కు రూ. 6000 తగ్గింపు
1 Carat = 200 Milligrams

బంగారు నాణేలు: 0% తరుగు




### ధరలు పోల్చండి!

నగల ధరలు కంపేర్ చేసేటప్పుడు ఈ డిజైన్ అలా ఉంది.. పనితనం ఇలా ఉంది.. అని మార్కెట్‌లో తికమక పెడుతున్నారా? లలితా జ్యువెల్లరిలో మీకు నచ్చిన నగకు ఎస్టిమేట్ స్లిప్ తీసుకోండి. ఆ నగను మొబైల్‌లో ఫొటో కూడా తీసుకోండి. రెండింటిని పెట్టుకుని నాలుగైదు షోరూంలలో కంపేర్ చేయండి. ఎక్కడ ధర తక్కువగా ఉంటే.. అక్కడే కొనండి!

## లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

కాకినాడ: బాలాజీ చెరువు సమీపం. ఫోన్: 0884-2373777.
అమలాపురం: ఏజీ రోడ్, సినిమా రోడ్. ఫోన్: 08856-297304
రాజమహేంద్రవరం: కంబాల చెరువు, దేవిచౌక్ సమీపంలో. ఫోన్: 0883-2020300.
లక్షలాది డిజైన్లు! | Customer Care: 90 99 999 916 | BIS 916 హాల్‌మార్క్
www.lalithaajewellery.com

## సంపాదకీయం

# డీ టెన్షన్ విధానంపై చర్చ

మానవ వనరుల నిర్మాణానికి విద్య అత్యంత కీలకమైనది. అందరికీ నాణ్యమైన విద్య అందించినప్పుడే ఇది సాధ్యమవుతుంది. ఈ లక్ష్య సాధనలో విద్యాహక్కు చట్టం 2009ను తీసుకురావడం జరిగింది. దేశంలోని 16 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఇప్పటికే డిటెన్షన్ విధానం అమల్లో ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మాత్రం నో డిటెన్షన్ విధానం కొనసాగుతున్నది. కొన్ని రాష్ట్రాలు ఏ నిర్ణయమూ తీసుకోలేదు. 2009 నాటి విద్యాహక్కు చట్టం ప్రకారం 1-8వ తరగతి వరకు నో డిటెన్షన్ విధానం అమల్లో ఉంటుంది. దీని ప్రకారం పరీక్షల్లో ఉత్తీర్ణతతో సంబంధం లేకుండా పై తరగతులకు ప్రమోట్ చేస్తారు. నో డిటెన్షన్ విధానం వల్ల పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ గణనీయంగా పెరిగింది. డ్రాపౌట్ రేటు తగ్గి, ఉన్నత పాఠశాల స్థాయికి వచ్చే విద్యార్థినుల సంఖ్య పెరిగింది. పిల్లల్లో పరీక్షల పట్ల భయం పోయింది. కానీ, విద్యార్థులు వివిధ తరగతులకు తగ్గట్టుగా సామర్థ్యం సాధించడం లేదని నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (ఎన్ఏఎస్), అసెర్ నివేదికలు తేల్చిచెబుతున్నాయి. అంతేకాదు, విద్యార్థుల్లో అభ్యసన పట్ల శ్రద్ధ తగ్గిందని, ఫలితాలకు ప్రాధాన్యం లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు బోధనపై దృష్టి సారించడం లేదని విమర్శకుల వాదన.నూతన విధానం ప్రకారం 5వ, 8వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో కచ్చితంగా ఉత్తీర్ణులు కావాలి. ఉత్తీర్ణత సాధించనివారికి రెండు నెలల పాటు శిక్షణ ఇచ్చి మళ్లీ పరీక్ష నిర్వహిస్తారు. రెండవసారి కూడా ఉత్తీర్ణత సాధించకుంటే అదే తరగతిలో కొనసాగిస్తారు. కానీ, 8వ తరగతి పూర్తి చేయకుండా ఏ విద్యార్థినిని బడిలో నుంచి తొలగించకూడదని గెజిట్‌లో కేంద్రప్రభుత్వం పేర్కొన్నది. అయితే, డిటెన్షన్ విధానం తిరోగమన చర్య అని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు ప్రాథమిక విద్యకూ దూరమయ్యే అవకాశం ఉన్నదని వారు విమర్శిస్తున్నారు. డిటెన్షన్ విధానం వల్ల పిల్లల్లో పరీక్షల పట్ల భయం పెరిగే అవకాశముంది. ఫెయిలైన విద్యార్థులు బడికి దూరమయ్యే ప్రమాదం లేకపోలేదు. మళ్లీ అదే తరగతి చదవాల్సిరావడం వారిలో నిరాసక్తతను పెంచుతుంది. తద్వారా బాలకార్మికులు పెరిగే ప్రమాదం ఉన్నది. ఈ చట్టం ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాలు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించడం జరుగుతున్నది. విద్యను సార్వత్రికం చేయడంలో ఈ చట్టం విజయవంతమైందని చెప్పవచ్చు. నేడు మెజారిటీ విద్యార్థులకు విద్య అందుబాటులోకి వచ్చినప్పటికీ నాణ్యతా ప్రమాణాలు లోపిస్తున్నాయని అనేక అధ్యయనాలు పేర్కొంటున్నాయి.ఈ విషయాన్ని అసర్ సర్వే, నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలు ధ్రువీకరిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యా నాణ్యతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఏర్పడింది. ఇందులో భాగంగానే డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టారు. వాస్తవంగా మొదట్లో విద్యాహక్కు చట్టం సెక్షన్ 16 ప్రకారం నో- డిటెన్షన్ విధానం ఉండేది.ఈ సెక్షన్ రెండు కీలకమైన నిబంధనలను నిర్దేశిస్తుంది. మొదటిది, ప్రాథమిక విద్యను పొందుతున్న ఏ పిల్లవాడినీ పాఠశాలనుంచి బహిష్కరించకూడదు. రెండవది, ఏ తరగతిలోనూ పిల్లలను నిలుపుదల చేయకూడదు. అనగా 8వ తరగతి వరకు విద్యార్థులను నిర్బంధించకుండా పైతరగతులకు అనుమతించాలి. పిల్లలు ప్రతి తరగతిలో ఫెయిల్ అవుతానేమో అనే భయంలేకుండా కనీస అభ్యసనస్థాయి పొందేలా చేయడం, తద్వారా డ్రాపౌట్ రేటును తగ్గించడం సెక్షన్ 16 ప్రధాన ఉద్దేశం. సమ్మిళిత విద్యను ప్రోత్సహించడం, డ్రాపౌట్లను తగ్గించడం కోసం నో -డిటెన్షన్ విధానం ఒక సదుద్దేశంతో తీసుకురావడం జరిగింది. అయితే, దీని అమలు తీరు పలు విమర్శలను ఎదుర్కొంది. ఈ విధానం పిల్లల-స్నేహపూర్వక విద్యా వ్యవస్థను ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ విద్య నాణ్యత, జవాబుదారీతనంపై ప్రభావం చూపింది. ప్రాథమిక విద్యపై ఇటీవల కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 5, 8 తరగతులకు నో డిటెన్షన్ పాలసీని రద్దు చేసింది. ఈ రెండు తరగతులకు చెందిన విద్యార్థులపై తరగతులకు వెళ్లేందుకు తప్పనిసరిగా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు పాసైనా, ఫెయిలైనా హాజరు శాతంతో విద్యాహక్కు చట్టం ప్రకారం పైతరగతులకు పంపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం విద్యార్థి ఫెయిలైతే మళ్లీ పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తారు. పరీక్షల ఫలితాలు వెలువడే తేదీకి రెండు నెలల్లోపే మళ్లీ పరీక్షపెడతారు.ఒకవేళ అందులోనూ ఫెయిలైతే వారు 5, 8 తరగతులను మళ్లీ చదవాల్సి ఉంటుంది. ఫెయిలైన విద్యార్థుల జాబితాను ప్రధానోపాధ్యాయులు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే, ప్రాథమికోన్నత విద్య పూర్తయ్యేవరకు ఏ విద్యార్థినీ బహిష్కరించరాదని కేంద్రం స్పష్టం చేసింది.మరోవైపు కేంద్రం నిర్ణయించినట్లు 5, 8 తరగతుల్లో డిటెన్షన్ విధానం అమలు చేస్తే ప్రభుత్వ విద్యా సంస్థల్లో డ్రాపౌట్లు పెరుగుతాయని ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రాథమిక విద్య రాష్ట్ర జాబితాలోని అంశమైనందున ఈ విషయంలో ఆయా రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం పరిధిలోని దాదాపు 3 వేల కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక పాఠశాలలకు ఇది వర్తిస్తుంది.ఇప్పటికే ఢిల్లీ సహా 16 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలు నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేశాయి. డిటెన్షన్ విధానం తెలంగాణలో అమలుపై సందిగ్ధత నెలకొంది. రాష్ట్రంలో ఇటీవల విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం విద్యా కమిషన్ నియమించినది. ఇది విద్యా వ్యవస్థలో నాణ్యత, మౌలిక సదుపాయాలపై అధ్యయనం చేస్తోంది. ప్రస్తుతం 9వ తరగతి వరకు నో డిటెన్షన్ విధానం అమలవుతోంది.పరీక్షల్లో పాసైనా.. కాకున్నా పై తరగతులకు పంపిస్తున్నారు. కేంద్రం నూతన విద్యా విధానం 2020 తీసుకురావడం జరిగింది. ప్రస్తుతం పలు రాష్ట్రాలు నూతన విద్యావిధానం అమలు దిశగా ముందుకుపోతున్నాయి. ఈ విధానంలో కూడా లోపాలు ఉన్నాయని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో పాఠశాల విద్యలో కీలక మార్పులు చేయాల్సిన అవసరమైతే ఉంది. విద్యా నాణ్యతను మరింత మెరుగుపరచడానికి నిరంతర సమగ్ర మూల్యాంకనం, నో డిటెన్షన్ విధానంపై విద్యాహక్కు చట్టంలో చేసిన సవరణలు సమీక్షించాలి. ప్రాథమిక స్థాయిలో నో డిటెన్షన్ విధానం రద్దువలన విద్యార్థుల్లో ఒత్తిడి పెరుగుతుంది. కావున, దీనిపై పునఃసమీక్షించి 8వ తరగతి నుంచి అమలుచేస్తే బాగుంటుంది

# రూపాయి పతనం ఆగేదెక్కడ?



రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే భారీగా క్షీణించడం ఆర్థిక వ్యవస్థపై విస్తృతమైన ప్రభావాన్ని చూపుతున్నది. 2025, జనవరి 13న రూపాయి విలువ 86.62గా నమోదు కావడం రెండేండ్ల అత్యల్ప స్థాయిని సూచిస్తున్నది. ఈ పరిస్థితి రూపాయి బలహీనతను, అంతర్జాతీయ పరిస్థితుల్లో మార్పులను ప్రతిబింబిస్తున్నది. అమెరికా ఆర్థిక వ్యూహాలు, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపు ప్రభావంతో డాలర్ బలపడింది. డాలర్ ఇండెక్స్ 110 స్థాయిని దాటింది. అమెరికా ఎన్నికల అనంతరం డాలర్ డిమాండ్ పెరగడం రూపాయి పతనానికి కారణమైంది. ముడి చమురు ధరల పెరుగుదల మరో కారణంగా చూడవచ్చు. బ్రెంట్ క్రూడాయిల్ ధర 80 డాలర్లకు చేరడం రూపాయి విలువపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నది. ఫలితంగా భారత్ వంటి చమురు దిగుమతిదారులపై అధిక భారం పడుతున్నది. భారత మార్కెట్లలో నెగెటివ్ సెంటిమెంట్ పెరగడంతో విదేశీ పెట్టుబడులు తగ్గడం కూడా రూపాయి పతనానికి మరో కారణం అనుకోవచ్చు. రూపాయి పతనంతో సామాన్య ప్రజలపై భారం పడుతున్నది. పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నది. దిగుమతులతో సంబంధమున్న వస్తువుల ధరలు అధికమవుతాయి. విదేశీ విద్య భారంగా మారుతుంది. ఎగుమతులపై రూపాయి పతనం ప్రభావం చూపుతుంది. ఎగుమతులకు కొంతకాలం మద్దతు అందించినా, దీర్ఘకాలంలో దిగుమతుల వ్యయాన్ని తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవడం అవసరం. రూపాయి పతనం ఆర్థిక వ్యవస్థపై నేరుగా ప్రభావం చూపుతుంది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు తగ్గిపోతాయి. పరిశ్రమలపై ప్రభావం చూపుతుంది. చమురు ఆధారిత పరిశ్రమలు, దిగుమతి వ్యాపార సంస్థలు నష్టాల బారినపడే అవకాశం ఉంటుంది. రూపాయి విలువ స్థిరీకరణ కోసం ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్లో ఆర్బీఐ జోక్యం చేసుకోవాలి. వడ్డీ రేట్లను సర్దుబాటు చేయడం ద్వారా ద్రవ్యోల్బణ నియంత్రణ చేపట్టాలి. భారతీయ ఉత్పత్తుల పోటీదనాన్ని పెంచేందుకు విధానాలు అమలు చేయడం, కొత్త అంతర్జాతీయ మార్కెట్లను అన్వేషించడం, ఎగుమతులకు ప్రోత్సాహం అందించడం వంటి చర్యలు సానుకూల ఫలితాలను అందిస్తాయి. అవసరమైన వస్తువుల స్థానిక ఉత్పత్తిని పెంచడం, దిగుమతులను తగ్గించడం, స్వదేశీ చమురు, గ్యాస్ వనరుల శోధన, వాడకం పెంపు వంటి చర్యలు చేపట్టడం వలన రూపాయి పతనాన్ని నిలువరించవచ్చు . మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం, ప్రైవేట్, ప్రభుత్వ రంగాలలో స్వదేశీ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పతనాన్ని అడ్డుకోవచ్చు. రూపాయి పతనం భారత ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపుతున్నప్పటికీ, సమర్థమైన వ్యూహాలను అమలు చేయడం ద్వారా దీన్ని అదుపులోకి తేవడం సాధ్యమే. సత్వర చర్యలతో పాటు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపాయి విలువను స్థిరంగా ఉంచడానికి సహాయపడతాయి. భారత ప్రభుత్వం, ఆర్బీఐ కలసి సమన్వయంతో చర్యలు తీసుకుంటే, రూపాయి పతనాన్ని ఆపొచ్చు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చు.

# భారతీయులమన్న భావనే భవితకు భరోసా



కలసి ఉంటే కలదు సుఖం, ఐకమత్యమే మహా బలం వంటివి ప్రాచుర్యం పొందిన నినాదాలు. "చెట్టా పట్టాల్ కట్టుకుని దేశస్థులంతా నడవవలెనోయ్" అన్నాడు గురజాడ. 'ఆవాజ్ దో%-% హమ్ ఏక్ హై' అనే నినాదం శ్రామికులు ఇస్తూ ఉంటారు. దీనర్థం మేమంతా ఒక్కటే అని గట్టిగా నినదించడం. ఇటువంటివన్నీ దేశ ప్రజలలో ఐక్యతభావాన్ని పెంపొందించి, దేశాన్ని ముందుకు నడిపించే నినాదాలు. ఇటువంటి ఐక్యతే రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుంచి దేశానికి స్వాతంత్ర్యం సాధించింది.

ఇటీవల మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఒక నినాదం ఇచ్చారు. అదేమిటంటే 'ఏక్ హైతో సేఫ్ హై'. దీనర్థం%-% ఒకటిగా ఉంటే సురక్షితంగా ఉంటామని. ఇది కూడా పైకి మంచి నినాదంలానే కనపడుతుంది. కానీ దేశ ప్రజలను విడగొట్టడమే ఈ నినాదం లక్ష్యం. హిందువులందరూ ఒకటిగా ఉండాలి అనే రెచ్చగొట్టే నినాదమిది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మరో అడుగు ముందుకు వేసి 'బటేంగే తో కటేంగే' (విడిపోతే నాశనం అవుతాం) అన్నారు. హిందువుల్లో భయాలను కల్పించడం ఈ నినాదం ఉద్దేశం. నిజంగా వీరికి హిందువులందరినీ ఏకం చేసే ఉద్దేశం ఉంటే డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ చెప్పినట్టు దేశంలో కుల నిర్మూలనకు చర్యలు చేపట్టాలి. అలాగే పురుషులతో సమానమైన హక్కులు ఆచరణలో మహిళలకు ఉండాలి. ఈ రెండూ లేకుండా ఏకం చేయడం అసాధ్యం. మనదేశంలో నేడున్న కుల వ్యవస్థకు పునాది వర్ణ వ్యవస్థ. శాస్త్ర సాంకేతిక రంగాలలో సాధిస్తున్న పురోగతి గానీ, ఆర్థికాభివృద్ధి వంటివి గానీ ఈ కుల వ్యవస్థను నిర్మూలించలేకపోయాయి. మన దేశాన్ని పాలించిన స్థానిక పాలకులు, తరువాత వచ్చిన మొగలులు, యూరోపియన్ పాలకులు దేశంలో అనేక మార్పులు ప్రవేశపెట్టినా ఎవరూ కూడా ఈ కుల వ్యవస్థను తాకలేకపోయారు. ప్రజలను పుట్టుకతోనే వారి ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా విభజించే ఈ కుల వ్యవస్థ భారతదేశ సనాతన ధర్మంలో భాగం. ఎన్నికలలో గెలుపునకు బ్రహ్మాస్త్రంలా సోషల్ ఇంజనీరింగ్ అనే నేటి రాజకీయ నేతల ప్రోద్బలంతో మరింత బలోపేతమయ్యే దిశలో సాగుతోంది. తాజాగా అసోం ముఖ్యమంత్రి మూడు అగ్రవర్ణాల సేవకే శూద్రులు అని బహిరంగంగానే కుండబద్దలు కొట్టారు. ఇటీవల వీరు 'కులం ఇంట్లోనే%-% బయటకొస్తే హిందువులం' అనే కొత్త నినాదం ఇచ్చారు. ఇది కులవ్యవస్థను మతం ముసుగులో కప్పిపుచ్చడానికే. వాస్తవంగా 'ఇంట్లోనే మతం%-% బయటకొస్తే మనమంతా భారతీయులం' అనే భావనే దేశానికి రక్షగా నిలుస్తుంది. దీనితో పాటే మన దేశంలో మరొక అతిపెద్ద సామాజిక రుగ్మత మహిళల పట్ల వివక్షత. 'ప్రపంచ ఆర్థిక నివేదిక 2024' ప్రకారం లింగ వివక్షత సూచీలో 144 దేశాలకు గాను మన దేశ స్థానం 127. మన పొరుగుదేశాలైన బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, భూటాన్ వంటివి లింగ సమానత్వంలో మన కంటే మెరుగ్గా ఉన్నాయి. 'జార్జిటౌన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఉమెన్' సంస్థ నివేదిక ప్రకారం శాంతి, సంరక్షణ వంటి అంశాలలో మన దేశం 128వ స్థానంలో నిలిచింది. మహిళలపై లైంగిక హింస, వేధింపులు, అక్రమ రవాణా వంటి అంశాలలో ఆసియా ఖండంలో ప్రమాదకర దేశం ఇండియా అని ఆ నివేదిక పేర్కొంది. పురిట్లోనే ఆడ శిశువులను చంపేసిన చరిత్రా మనకుంది. వరకట్న దురాచారం నేటికీ కొనసాగుతూనే ఉంది. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళల పట్ల సమానత్వం సాధించకుండా 'ఏక్ హైతో సేఫ్ హై' అనే నినాదం ఎలా సాధ్యమవుతుంది? నేడు మహిళల మీద అత్యాచారాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ అత్యాచారాలకు పాల్పడుతున్నది అత్యధికంగా ఆ మహిళలకు సన్నిహితంగా ఉన్నవారే. అంటే మోదీ చెప్పిన ఏక్ హై అనేది వీరికి పూర్తిగా వర్తిస్తుంది. అయితే మహిళకు మాత్రం మోదీ చెప్పిన సేఫ్ అంటే రక్షణ మాత్రం లేకుండా పోయింది. ఆశ్చర్యకరంగా ఈ నినాదాలిచ్చిన వారే ఇటువంటి రాబందుల కొమ్ము కాస్తున్నారు. అందువల్ల మహిళా సమానత్వం, మనుధర్మ వాదుల ద్వారా సాధ్యం కాదు. అసలు సనాతనమంటేనే సమానత్వానికి వ్యతిరేకం. "మహిళలకు పురుషులపై అధిపత్యం ఉండననక్కర లేదు%-% వారిపై వారికి ఉంటే చాలు" అన్నారు మేరీ వోల్‌స్టోన్‌క్రాఫ్ట్ అనే 18వ శతాబ్దపు ప్రముఖ బ్రిటిష్ తత్వవేత్త. నేడు మన దేశంలో సరిగ్గా అదే కరువైంది. మనుధర్మానికి పునాది అయిన ప్రజలను చీల్చి ఉంచే కుల వ్యవస్థను, మహిళల పట్ల వివక్షతను పెంచి పోషిస్తూ... మరోపక్క ఏకం కండి అనే నినాదం ఇవ్వడం... విద్వేషపూరిత, రాజకీయ ప్రయోజనాలతో కూడుకున్నదే. మతం పేరున ప్రజలను మభ్యపెట్టి నిరుద్యోగం, పేదరికం, అసమానతలు, ధరల పెరుగుదల, మహిళలపై అత్యాచారాలు, విద్వేష దాడులు, తెగల మధ్య చిచ్చులు వంటి సమస్యల నుంచి ప్రజలను పక్కదారిపట్టించడానికే ఈ నినాదం. "ఏ నినాదం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయో తెలుసుకోలేనంత కాలం ప్రజలు మోసపోతూనే ఉంటారు" అన్నది లెనిన్ చెప్పిన అక్షర సత్యం. మోదీ చెప్పిన కోణం నుంచి కాకుండా మరో కోణం నుంచి చూస్తే ఈ రోజు దేశం ఎదుర్కొంటున్న సకల సమస్యల పరిష్కారానికి అదే నినాదం ఉపయోగపడుతుంది. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలందరూ ఐక్యమైతేనే నేటి దేశ సమస్యలను పరిష్కారం చేసుకోగలం. రైతులందరూ ఐక్యంగా ఉద్యమిస్తేనే వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర సాధించుకోవచ్చు. కార్మికులందరూ ఐక్యంగా పోరాడితేనే హక్కులు నిలుపుకోవడం, దేశ సంపదను, ప్రభుత్వ రంగాన్ని పరిరక్షించుకోవచ్చు. దేశ ప్రజలందరూ ఐక్యంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తేనే ఉపాధి లేమి, ఆర్థిక అసమానతలు, దారిద్ర్యం వంటి సమస్యల పరిష్కారం సాధ్యమవుతుంది. కుల మతాలకతీతంగా ప్రజలందరూ చైతన్యం ప్రదర్శిస్తేనే మహిళల పట్ల వివక్షత, అత్యాచారాలు నిలవరించగలం. గొప్ప సామాజిక చైతన్యం, సోదరభావం పెంపొందిస్తేనే కుల వ్యవస్థ నిర్మూలించడం సాధ్యం. వాస్తవంగా ఇటువంటి ఐక్యత మన స్వాతంత్ర్యోద్యమ వారసత్వం. ప్రజలందరూ ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి ఫలాలు అందరికీ చేరుతాయి. రాజ్యాంగ విలువలు పరిరక్షించబడతాయి. ప్రజలు ఐక్యంగా ప్రతిఘటించకపోతే, ప్రభుత్వం నేడు ప్రజలపై వేస్తున్న భారాలను మరింత పెంచుతుంది. అందువల్ల ఇక్కడ కూడా యోగి ఆదిత్యనాథ్ ఇచ్చిన 'విడిపోతే నశిస్తాం' అనే నినాదం మరో కోణంలో వర్తిస్తుంది. పాలకుల ఆకర్షణీయ నినాదాల మాటున సృష్టిస్తున్న అడ్డంకులను ఛేదించి, మనమంతా భారతీయులమనే భావనతో ముందుకు సాగడమే మెరుగైన భారత్ నిర్మాణానికి నేడు అత్యవసరం.

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | సోమవారం 20 జనవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 293 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

# మూడింతల ప్రగతి సాధిస్తాం



- ఏపీ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ అండదండలు
- మనుషుల విపత్తు నుంచి కాపాడటానికి ఎన్డీఆర్ఎఫ్ ముందు ఉంటుంది
- ఏపీలో కూటమికి చరిత్రాత్మక విజయం అందించారని వెల్లడి
- గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం గురించి చింతించవద్దు
- కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కలిసి హాజరైన సీఎం చంద్రబాబు
- అమిత్ షా పని తీరును ఆదర్శంగా తీసుకోవాలి
- 2014లో ఎన్డీఆర్ఎఫ్ కార్యాలయం కోసం శంకుస్థాపన చేశాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఎక్కడ ఏ విపత్తు జరిగినా మొదట గుర్తొచ్చేది ఎన్డీఆర్ఎఫ్
- ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎంలకు భూమి కేటాయించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు: పవన్ కల్యాణ్
- ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది లక్షల మంది ప్రాణాలు కాపాడారని వెల్లడి
- మూగ జీవాల ప్రాణాలు కూడా కాపాడారని ప్రశంసలు



**విజయవాడ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉద్ఘాటించారు. ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక దినోత్సవం, ఎన్ఐడీఎం దక్షిణ సంస్థ కార్యాలయం అందుబాటులోకి తెచ్చామని అన్నారు. ఇక్కడ ఒకే సమయంలో మూడు కార్యక్రమాలు నిర్వహించుకున్నామని తెలిపారు. ఏపీలో కూటమికి మంచి విజయం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఇవాళ(ఆదివారం) కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ రైజింగ్ డే వేడుకలు జరిగాయి. ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్‌ను ముఖ్యఅతిథిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హాజరై ప్రారంభించారు. ఎన్డీఆర్ఎఫ్ పరికరాల గ్యాలరీని అమిత్‌షా సందర్శించారు. తిరుపతి రీజినల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌ను.. వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్రమంత్రులు రామ్మోహన్, బండి సంజయ్, మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రసంగించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే ఎన్డీఆర్ఎఫ్ ఉంటుందని అన్నారు. మనుషుల విపత్తు నుంచి కాపాడటానికి ఎన్డీఆర్ఎఫ్ ముందు ఉంటుందని చెప్పారు. 2019 నుంచి ఏపీని ఏవిధంగా ధ్వంసం చేశారో మనమంతా చూశామని తెలిపారు. చంద్రబాబు, మోదీ జోడీల నాయకత్వంలో ఏపీ మూడింతల ప్రగతి సాధిస్తుందని అన్నారు. సీఎం చంద్రబాబు పరిపాలన దక్షతతో పని చేస్తున్నారని అన్నారు. ఆరు నెలల్లో ఏపీకి మోదీ - మిగతా3లో



## ఏపీ బీజేపీ నేతలతో అమిత్ షా భేటీ

- తిరుమల తొక్కిసలాట ఘటన సహా పలు అంశాలపై చర్చ
- దాదాపు గంటన్నర పాటు జరిగిన సమావేశం
- హైందవ శంఖారావం సభ విజయం పట్ల అభినందనలు
- ఏపీకి కేంద్రం చేస్తున్న సాయాన్ని ప్రజలకు వివరించాలని సూచన
- అంతర్గత విభేదాలను పక్కన పెట్టి రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని హితవు

**అమరావతి**

ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అధ్యక్షతన బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేల సమావేశం విజయవాడలోని నోవోటేల్‌లో ఇవాళ(ఆదివారం) జరిగింది. దాదాపు గంటన్నర పాటు ఈ సమావేశం కొనసాగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలు , ఎంపీలు 20 మంది నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ కేడర్‌కు - మిగతా3లో

## కేంద్రం నుంచి మరింత సహకారం కోరుతున్నాం

- అమిత్ షా పనితీరు చూస్తే కొన్నిసార్లు అసూయ కలుగుతుంది
- కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు
- హాజరైన అమిత్ షా, చంద్రబాబు తదితరులు
- అమిత్ షా అన్ని అంశాల్లో వినూత్నంగా ఆలోచిస్తారన్న చంద్రబాబు




**కొండపావులూరు**

కొండపావులూరులో నిర్వహించిన ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. హోం మంత్రి అమిత్ షా సారథ్యంలో దేశంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని అన్నారు. అన్ని అంశాల్లోనూ అమిత్ షా వినూత్నంగా ఆలోచిస్తారని, ఏపీ పునర్ నిర్మాణం విషయంలోనూ కొత్తగా ఆలోచించాలని అమిత్ షా సూచించారని వెల్లడించారు. "భారతదేశంలో తిష్టవేసిన సమస్యలను పరిష్కరించేందుకు అమిత్‌షా పట్టుదలతో పని చేస్తున్నారు. శాంతిభద్రతలు కాపాడటంలో వినూత్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యేకంగా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని వ్యక్తిగతంగా పరిశీలిస్తున్నారు. నేను చాలామంది హోంమంత్రులను చూశాను కానీ... ఇలాంటి సమర్థవంతమైన మంత్రిని మొదటిసారి - మిగతా3లో



## భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మహాకుంభ మేళా

- ఐక్యత, సమానత్వం అసాధారణ సంగమంగా మహాకుంభ మేళా
- ప్రధాని నరేంద్ర మోదీ
- ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఆదరణ భారతీయులకు గర్వకారణం
- యువతరం ఆచార వ్యవహారాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడుతాయి
- అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చింది



## భారత్‌లో డొనాల్డ్ ట్రంప్ పర్యటన?

- మరికొన్ని గంటల్లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం
- భారత్ పర్యటనపై సలహాదారులతో చర్చించిన ట్రంప్
- అమెరికా అధ్యక్ష బాధ్యతల అనంతరం భారత్‌లో
- తర్వాత చైనాలోనూ ట్రంప్ పర్యటించే అవకాశం

## ఏపీకి మరో ప్రతిష్ఠాత్మక సంస్థ..





- హెచ్125 హెలికాప్టర్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్న 'ఎయిర్‌బస్?'
- ఇండియా 'హెచ్ 125' హెలికాప్టర్లు ఉత్పత్తి చేయాలని నిర్ణయించిన ఎయిర్‌బస్ సంస్థ
- కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పరిశీలన
- అనంతపురాన్ని ఎంపిక చేసుకున్నట్టు సమాచారం

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌కు మరో ప్రతిష్ఠాత్మక సంస్థ తరలివస్తోంది! రాష్ట్రంలో హెచ్125 హెలికాప్టర్ల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విమానాల తయారీ సంస్థ 'ఎయిర్‌బస్' నిర్ణయించినట్టు తెలిసింది. ఫ్రాన్స్‌కు చెందిన ఈ సంస్థ భారత్‌లో హెలికాప్టర్లు తయారు చేయాలని ఇప్పటికే నిర్ణయించింది. ఇందుకోసం కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్‌తోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను పరిశీలిస్తోంది. ఇప్పటికే ఈ రాష్ట్రాలతో సంస్థ ప్రతినిధులు చర్చలు జరుపుతున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌ను తమకు అనువైన రాష్ట్రంగా ఎంపిక చేసుకున్నట్టు సమాచారం. కియా కార్ల తయారీ పరిశ్రమ ఏర్పాటుతో అంతర్జాతీయ గుర్తింపు పొందిన అనంతపురాన్నే ఇందుకు అనువైనదిగా భావిస్తున్నట్టు తెలిసింది. ఈ మేరకు ప్రభుత్వంతో చర్చలు కూడా జరిపిందని, హెలికాప్టర్ల తయారీ యూనిట్ కోసం అనువైన స్థలాన్ని కేటాయించాలంటూ జిల్లా యంత్రాంగానికి ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు కూడా అందినట్టు చెప్తున్నారు. అయితే, ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో అధికారికంగా ఇప్పటి వరకు - మిగతా3లో

## కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం



- పరుగులు పెట్టిన భక్తులు!
- అత్యంత ప్రతిష్ఠాత్మకంగా కొనసాగుతున్న మహా కుంభమేళా
- గంగానది తీరం వెంట టెంట్ సిటీలో ప్రమాదం
- సిలిండర్లు పేలడంతో దగ్ధమైన గుడారాలు

# మూడింతల ప్రగతి సాధిస్తాం

-మొదటిపేజీ తరువాయి

రూ. 3 లక్షల కోట్లు సాయం అందించారని తెలిపారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి రూ.11,440 కోట్లు సాయం కింద కేంద్రం కేటాయించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గుర్తుచేశారు.

గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం గురించి చింతించవద్దని... ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుల నాయకత్వంలో ఏపీలో అంతకు మూడింతల ప్రగతి సాధిస్తామని భరోసా ఇచ్చారు. గడచిన ఆర్నెల్లలోనే ఏపీకి రూ.3 లక్షల కోట్ల విలువైన సహకారం అందించామని చెప్పారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి రూ.11,440 కోట్ల ప్యాకేజి ప్రకటించామని, ఆంధ్రుల ఆత్మగౌరవంతో ముడిపడిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ముందుకు తీసుకెళతామని చెప్పారు. గత ప్రభుత్వం అమరావతి రాజధానిని బుట్టదాఖలు చేసిందని, తాము అమరావతికి చేయూతనందిస్తామని తెలిపారు. హడ్కో ద్వారా అమరావతి నిర్మాణానికి రూ.27 వేల కోట్ల సాయం అందిస్తున్నామని అమిత్ షా వివరించారు. ఏపీకి జీవనాడి అయిన పోలవరంపై సీఎం చంద్రబాబుతో చర్చించానని అన్నారు. 2028 లోపు ఏపీ మొత్తం పోలవరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు పారిస్తామని పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి కోసం చంద్రబాబుకు ప్రధాని మోదీ అండదండలు ఉన్నాయని స్పష్టం చేశారు. విశాఖలో రూ.2 లక్షల కోట్ల గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు వస్తున్నాయని, విశాఖ రైల్వే జోన్ ను కూడా పట్టాలెక్కించామని అమిత్ షా వెల్లడించారు.

2028 నాటికి పోలవరం పూర్తి చేస్తాం..

“స్టీల్ ప్లాంట్ విషయంలో ఆంధ్రుల ఆత్మగౌరవం ముడి పడి ఉంది. సున్నితమైన అంశంలో కేంద్రం ప్రజలకు భరోసా ఇచ్చింది. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం చంద్రబాబు కష్టపడ్డారు. గత ఐదేళ్లల్లో రాజధాని నిర్మాణం నిలిపివేశారు. ఇప్పుడు కూటమి వచ్చాక కేంద్రం నిధులు ఇచ్చి పనులు ప్రారంభించింది. రైల్వే జోన్ విషయంలో కేంద్రం మాట నిలబెట్టుకుంది. ఏపీకి జీవధార అయిన పోలవరం నిర్మాణం పూర్తి చేసి 2028 నాటికి నీరు ఇచ్చి తీరుతాం. రూ. 2 లక్షల కోట్లతో విశాఖపట్నం గ్రీన్ ఎనర్జీకి కేటాయించాం. ఎయిమ్స్‌ను రూ. 1600 కోట్లతో నిర్మాణం చేస్తున్నాం. లక్షా 20 వేల కోట్లతో జాతీయ రహదారులు నిర్మాణం జరుగుతుంది. చంద్రబాబు వెనుక మేమంతా ఉన్నాం.. ఏపీని అభివృద్ధి చేస్తాం. %చీ×ణవీ% టీం అద్భుతమైన పని తీరు చూపింది. డిజార్డర్స్ మేనేజ్మెంట్ శిక్షణ వరకే పరిమితం కాదు. విపత్తు వస్తే... అన్ని వైపులా నుంచి సహకారం అందించాలి. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉంది. గ్రామాల దగ్గర నుంచి కేంద్రం వరకు కలిసి పని చేస్తే వైపరీత్యాలను ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. గతంలో ఉపశమనం గురించే పాలకులు ఆలోచన చేసే వారు. ఇప్పుడు వాళ్లను రక్షించడం, లేదా అసలు ముందే ఇబ్బందులు రాకుండా చూసే పరిస్థితి తెచ్చాం.ముందే విపత్తు గుర్తించి వారిని ఎలా సిద్ధం చేయాలనేది చూస్తున్నాం. ఎన్డీఆర్ఎఫ్ టీం మొత్తానికి నా ధన్యవాదాలు, అభినందనలు. అతి తక్కువ సమయంలో వారి నమ్మకాన్ని నిజం చేసుకునేలా సేవలు అందిస్తున్నారు. హోం మంత్రిగా ఎక్కడకి వెళ్లినా ఎన్డీఆర్ఎఫ్ టీం పై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు” అని హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు.



అమిత్ షా పని తీరును ఆదర్శంగా తీసుకోవాలి: సీఎం చంద్రబాబు

అమిత్ షా పని తీరును అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 2014లో ఎన్డీఆర్ఎఫ్ కార్యాలయం కోసం శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. 2018లో ఇక్కడ ఎన్డీఆర్ఎఫ్ కార్యాలయం నిర్మాణం కోసం శంకుస్థాపన చేశామని చెప్పారు. వీటికోసం ఏపీ ప్రభుత్వం యాభై ఎకరాలు కేటాయించిందని అన్నారు. నేడు మళ్లీ ఎన్డీఏ హయాంలోనే వీటిని ప్రారంభించామన్నారు. ఎటువంటి విపత్తు వచ్చినా సమర్ధవంతంగా ఎన్డీఆర్ఎఫ్ పని చేస్తుందన్నారు. కొన్ని లక్షల మంది ప్రాణాలను వారు తమ ప్రాణాలు అడ్డుపెట్టి కాపాడారని చెప్పారు.నీరు, భూమి, ఆకాశం ఎక్కడైనా వారు సేవలు అందించడంలో ముందుంటారని తెలిపారు. హుద్ హుద్ తుఫాన్, విజయవాడ వరదల సమయంలో వారి సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. సారథ్యంలో ఎన్నో విపత్తులను ఎదుర్కొన్నారని చెప్పుకొచ్చారు. సిబ్బందికి అవసరమైన అన్ని వనరులు ప్రభుత్వం పరంగా అందించారని వెల్లడించారు. టెర్రరిస్టు, నక్సలైటు, ఇతర సమస్యలను అమిత్ షా బాగా పరిష్కరించారని సీఎం చంద్రబాబు తెలిపారు.

రాజకీయ నాయకులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేస్తారని.. అమిత్ షా మాత్రం వాటి లోతుల్లోకి వెళ్లి సమీక్ష చేసి పరిశీలిస్తారని వ్యాఖ్యానించారు. అమిత్ షా సారథ్యంలో దేశంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయని చెప్పారు. వికసిత్ భారత్ 2047 గురించి ప్రజలంతా మాట్లాడుకుంటున్నారని అన్నారు. మోదీ కలలను సాకారం చేసేందుకు అందరూ పని చేస్తున్నారని తెలిపారు. ఏపీలో కూడా విజన్ 2047 లక్ష్యంగా ముందుకు వెళు తున్నామన్నారు. 2047 నాటికి ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానంలో ఉంటుందని తెలిపారు. విభజన వల్ల నష్టపోయిన ఏపీని అన్ని విధాలా కేంద్రం ఆదుకుంటుందని ఉద్ఘాటించారు. ధర్మవరం సభ ద్వారా కూటమి విజయం ఖాయమైందని గుర్తుచేశారు. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో ఏపీ ప్రజలు కూటమికి పట్టం కట్టారని సీఎం చంద్రబాబు వెల్లడించారు. వెంటిలేటర్‌పై ఉన్న ఏపీని కేంద్రం సహకారంతో బెడ్ మీదకు తీసుకువచ్చారని... కానీ ఇంకా ఏపీ పేషెంట్ గానే ఉందనేది వాస్తవమని తెలిపారు. అమరావతి, పోలవరం నిర్మాణానికి నిధులు ఇచ్చిన కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుతో ఉక్కు కర్మాగారం నిర్మాణం జరిగిందని చెప్పారు. ఇప్పుడు రూ.11,440 కోట్లు ఇచ్చి కేంద్రం ఊపిరి పోసిందని తెలిపారు. గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం చేశామని... గోదావరి పెన్నా, పోలవరం- బనకచర్లను అనుసంధానం చేసేలా కేంద్రం సహకారం కోరుతున్నామని అన్నారు. సోలార్ పవర్ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని చెప్పారు. అమిత్ షా సూచనలతో, సహకారంతో ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ఎన్టీఆర్ఎఫ్ సేవలు మనకు ఎంతో ముఖ్యం: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది లక్షల మంది ప్రాణాలు కాపాడారని, ముఖ్యంగా, విజయవాడ వరదల్లో ఎన్డీఆర్ఎఫ్ సేవలు మర్చిపోలేమని అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ 18 వేలకు పైగా రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించిందని, మూగ జీవుల ప్రాణాలను కూడా రక్షించిందని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం ప్రాజెక్టులకు భూమి కేటాయించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి భారీ ప్యాకేజీ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఏపీకి కేంద్రం అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు.

దక్షిణ భారతదేశ డిజార్డర్స్ మేనేజ్మెంట్ కార్యాలయం ఇక్కడ నిర్మించడం ఆనందంగా ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. హోంమంత్రి అమిత్ షా, ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. లక్షా యాభై వేల మందికి పైగా ప్రజల ప్రాణాలను కాపాడారని చెప్పారు. ఏడు వేల మృతదేహాలను తమ కుటుంబాలకు అప్పగించారన్నారు. 19,368 మూగ జీవాలను కాపాడారని చెప్పారు. ఎన్టీఆర్ఎఫ్ సేవలు మనకు ఎంతో ముఖ్యమైనవని అన్నారు. ఎల్జీ ఫార్మా ప్రమాదం, విజయవాడలో వరదల సమయంలో వారు ఎన్నో సేవలు అందించారన్నారు. ప్రకృతి విపత్తులు, భారీ ప్రమాదాల సమయంలో %చీణ=ఖీ% టీం ధైర్యసాహసాలతో ప్రజల ప్రాణాలు కాపాడుతున్నాయని అన్నారు. తుఫాన్, భూపకంపం, సునామీ వంటి ప్రమాదాల సమయంలో వారు ప్రాణాలు ఫణంగా పెట్టి ప్రజలను రక్షించారని తెలిపారు.సీఎం చంద్రబాబు స్థలం ఇచ్చి.. నిర్మాణానికి సహకారం ఇచ్చారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం మళ్లీ వస్తే విపత్తు ఎలా ఉండేదో అందరూ చూసేవారని పవన్ కల్యాణ్ తెలిపారు.

గతంలో ఎంతోమంది ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజలను ఆ విపత్తు నుంచి కాపాడేలా కూటమి పార్టీలు కలిసి పని చేశాయన్నారు. అటువంటి విపత్తు రాష్ట్రానికి రాకూడదని మోదీ, అమిత్ షా సూచనలు, సహకారంతో ముందుకు సాగామని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పంచాయతీల స్థాయిలో కూడా విపత్తులను ఎదుర్కొనేలా ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు. అమిత్ షా చెప్పిన ఈ సూచనలను తాము గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలు కూడా బాధ్యతతో అవసరమైన సమయంలో సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## కేంద్రం నుంచి మరింత సహకారం కోరుతున్నాం

-మొదటిపేజీ తరువాయి

చూస్తున్నా. అవసరమైన సాంకేతికత వినియోగించుకోవడం, నియామకాలు చేపట్టడమొక్కటే కాకుండా విపత్తుల సమయంలో ఎలా వ్యవహరించాలో సూచిస్తున్నారు. దేశంలో ఏ మూలాన ఆపదలో ఉన్నా వారి ప్రాణాలు కాపాడాలన్న సంకల్పంతో అమితాషా ఉన్నారు. దేశంలో ఎక్కడ శాంతిభద్రతలకు విఘాతం కలిగినా సమర్థవంతంగా పని చేసి చక్కదిద్దుతున్నారు. దేశంలో ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు. సమర్ధతతో పని చేస్తున్న అమిత్ షా పనితీరును చూస్తే కొన్నికొన్నిసార్లు నాకు అసూయ కలుగుతుంది. మనిషిలా కాకుండా మిషన్‌లా పని చేస్తున్నారు. చాలా మంది నేతలు రిబ్బన్‌లు కట్ చేసి ప్రసంగించి వెళ్లిపోతారు. కానీ అమిత్‌షా మాత్రం ఏ అంశాన్ని తీసుకున్నా లోతుగా వివరాలు తెలుసుకుంటారు” అని వివరించారు. ఇక, గత ఎన్నికల్లో 93 శాతం స్ట్రయిక్ రేట్ తో ఏపీలో ఘనవిజయం సాధించామని చంద్రబాబు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి ఏపీ అప్పు రూ.10 లక్షల కోట్లు ఉందన్నారు. ఎన్నికల సమయానికే ఏపీ వెంటిలేటర్ పై ఉందని అన్నారు. కేంద్రం ఆక్సిజన్ అందించడంతో ఏపీ వెంటిలేటర్ స్థితి నుంచి బయటపడిందని, అందుకు కేంద్రం పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వివరించారు. అయితే, ఏపీ వెంటిలేటర్ స్థితి నుంచి బయటపడినా, ఇంకా పేషెంట్ గానే ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతి నిర్మాణం కోసం కేంద్రం రూ.15 వేల కోట్లు ఇచ్చిందని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. కేంద్రం మార్గదర్శకత్వంలో పోలవరం డయాఫ్రం వాల్ పనులు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మద్దతుతో 2027 ఏప్రిల్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇక, తీవ్ర ఒడిదుడుకుల్లో ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,440 కోట్ల ప్యాకేజీతో ఆర్థికసాయం చేసి ప్రాణం పోశారని చంద్రబాబు కొనియాడారు. ఇటీవల విశాఖ రైల్వే జోన్ కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారని, దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు కేంద్రం మద్దతు ఇంకా కావాలని ఆకాంక్షించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రధాని మోదీ కలను సాకారం చేసేందుకు అందరం కృషి చేస్తున్నామని, ఏపీలోనూ విజన్-2047 లక్ష్యంగా ముందుకెళుతున్నామని తెలిపారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని అన్నారు.

## ఏపీ బీజేపీ నేతలతో అమిత్ షా భేటీ...



-మొదటిపేజీ తరువాయి

కీలక అంశాలపై అమిత్ షా దిశానిర్దేశం చేశారు. ఏపీలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిణామాలతో పాటు పార్టీ బలోపేతం, కేంద్ర ప్రభుత్వం ఏపీకి అందజేసే సాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపైన చర్చ జరిగినట్లు సమాచారం.

ఏపీకి కేంద్రం ఇస్తున్న ప్యాకేజీలు, పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని నేతలకు అమిత్ షా సూచించారు. పార్టీ బలోపేతానికి నేతలు అందరూ కృషి చేయాలని, అంతర్గత విభేదాలు పక్కన పెట్టి.. పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అమిత్ షా ఆదేశించారు. “హైందవ శంఖారావం” సభ విజయవంతం అవడంపై వీహెచ్‌పీ నేతలు, పార్టీ నేతలను అమిత్ షా అభినందించారు.

కాగా.. ఈ సమావేశం అనంతరం ఉదయం 11:30 గంటలకు కృష్ణాజిల్లా గన్నవరం మండలం కొండపావులూరుకు అమిత్ షా చేరుకుంటారు. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ 10వ బెటాలియన్ కార్యాలయం కొత్త క్యాంపస్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సౌత్ క్యాంపస్‌ను అమిత్ షా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా కూటమి నేతలు పాల్గొంటారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.11,400 కోట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. కొండపావులూరులో కేంద్ర సంస్థలను ప్రారంభించడానికి వచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై జిల్లా ప్రజలు అభిమానాన్ని చూపించారు. ఆయన వాహనశ్రేణిపై పూలవర్షం కురిపించారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి ఆర్థిక ప్యాకేజీని ప్రకటించిన తర్వాత తొలిసారిగా అమిత్ షా రాష్ట్ర పర్యటనకు వచ్చారు. గన్నవరం విమానాశ్రయంలో దిగిన ఆయనకు టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు, మంత్రులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి అమిత్ షా కాన్వాయ్‌లో చంద్రబాబు ఇంటికి వెళ్లారు. మార్గం మధ్యలో గూడవల్లి, ఎనికేపాడు, ప్రసాదంపాడు, రామవరప్పాడు రింగ్, మహానాడు, రమేశ్ ఆస్పత్రి, నిర్మలా కాన్వెంట్, బెంజిసర్కిల్ జంక్షన్లలో టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు వరుసగా నిలబడి ఆయన వాహనంపై పూలు చల్లారు. కూటమి నేతలకు అమిత్ షా కారులో నుంచి అభివాదం చేశారు. అనంతరం రాత్రి 11 గంటలకు అమిత్ షా నోవోటెల్ హోటల్‌కు చేరుకున్నారు. అమిత్ షా పర్యటనలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు 1,200 మంది పోలీసులు ఆయన రక్షణలో ఉన్నారు.

## ఏపీకి మరో ప్రతిష్ఠాత్మక సంస్థ..

-మొదటిపేజీ తరువాయి

ఎలాంటి ప్రకటన చేయలేదు. ‘హెచ్125’ అనేది సింగిల్ ఇంజిన్ హెలికాప్టర్. ఇందులో గరిష్ఠంగా ఆరుగురు ప్రయాణించవచ్చు. పర్యాటకంగానూ దీనిని ఉపయోగించుకోవచ్చు. అలాగే, సరిహద్దుల్లో పహారా, విపత్తుల సమయంలో సహాయక చర్యలకు ఇది పూర్తి అనువుగా ఉంటుంది. గరిష్ఠంగా గంటకు 289 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా అమ్ముడవుతున్న హెలికాప్టర్ కూడా ఇదే. దీనికి ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ఇండియాలో ఈ హెలికాప్టర్‌ను ఉత్పత్తి చేయాలని ఎయిర్‌బస్ భావిస్తోంది.

## వైసీపీ అధినేత జగన్‌పై నిప్పులు చెరిగిన మంత్రి గొట్టిపాటి.. విషయం ఇదే..

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీల ఉచిత విద్యుత్ పథకానికి తూట్లు పోడుస్తున్నారంటూ వైసీపీ చేసే విష ప్రచారాన్ని ప్రజలెవ్వరూ నమ్మొద్దని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. విద్యుత్ వ్యవస్థపై వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కక్షపెట్టుకున్నారని, అందుకే రోజూ అసత్యాలతో బురద చల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో ఐదేళ్లపాటు విధ్వంసం చేసిన జగన్.. విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని మంత్రి ధ్వజమెత్తారు. అలాంటి పరిస్థితుల నుంచి సీఎం చంద్రబాబు తన అనుభవంతో ఆ వ్యవస్థను సరిదిద్దారని చెప్పారు. ఇదే ఆయన అనుభవానికి నిదర్శమని గొట్టిపాటి చెప్పుకొచ్చారు.

**అసత్యాలెందుకు జగన్..?**

ఏపీ ప్రజలకు కూటమి ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్ అందిస్తుండటాన్ని చూసి జగన్ తట్టుకోలేకపోతున్నారని, అందుకే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాల ప్రయోజనంపై అవగాహన లేకపోవడం వల్లే జగన్ అసత్యాల ప్రచారం ప్రారంభించారని మండిపడ్డారు. ఈ పథకాల ప్రయోజనాలేంటో దీర్ఘకాలంలో ప్రజలు తెలుసుకుంటారని మంత్రి చెప్పారు. ఎలాంటి అదనపు భారం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించే ఈ పథకాల వల్ల నష్టమేంటో జగన్ మోహన్ రెడ్డి చెప్పాలంటూ మంత్రి గొట్టిపాటి డిమాండ్ చేశారు.

# వాట్సప్ లో సివిక్ సర్వీసెస్ ఈ గవర్నెన్స్ లో నయా టెక్నాలజీ

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో వాట్సప్‌లో పౌర సేవలు అందుబాటులోకి వచ్చాయి. రాష్ట్రంలో ఈ గవర్నెన్స్‌లో మెటా సేవల్ని వినియోగించుకునేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఒప్పందం కుదుర్చుకుంది. అందరికి పౌర సేవల్ని వాట్సప్ ద్వారా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఏపీలో శనివారంనుంచి రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టింది. మొబైల్ ఫోన్‌లోనే ప్రజలకు 150 రకాల పౌర సేవల్ని అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.ఏపీలో పౌర సేవలు, ప్రభుత్వ ధృవీకరణ పత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఇకపై ఉండదు. ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లకుండానే ప్రజలు నేరుగా వాట్సాప్‌లో పౌర సేవలు అందుకునే రోజులు వచ్చేశాయి.వాట్సాప్ మాతృ సంస్థ మెటాతో ఏపీ ప్రభుత్వం ఈ మేరకు కీలక ఒప్పందం చేసుకుంది. మెరుగైన పౌరసేవల కోసం మెటాతో ఏపీ ప్రభుత్వం గత ఏడాది నవంబర్ 30న ఒప్పందం కుదుర్చుకుంది. వాట్సాప్ బిజినెస్ ద్వారా 100 -150 రకాల పౌరసేవలు నేరుగా అందుకునే అవకాశం లభిస్తుంది.

ఈ సేవలు ఇక వాట్సాప్‌లోనే?

1).జీ2సీ (ప్రభుత్వం నుండి పౌరులకు)

2).బీ2సీ (వ్యాపారం నుండి వినియోగదారునికి)

3).జీ2జీ (ప్రభుత్వం నుండి ప్రభుత్వం)

150 రకాల పౌరసేవలు?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాట్సాప్ కనీం 100రకాల సేవలను ప్రవేశపెట్టడానికి సన్నాహాలు చేస్తోంది. మొదటి దశలో వాణిజ్యరంగంలో సమర్థవంతమైన ప్రభుత్వ సర్వీస్ డెలివరీ కోసం రీ ఇంజనీరింగ్ విధానాలను అమలుచేస్తారు. రెండోదశలో ఎటువంటి ప్రతిబంధకాలు లేకుండా సులభతరంగా పౌరసేవలు అందిస్తారు.ఈ ప్రక్రియలో, ఈ క్రింది విధంగా వివిధ రకాలసేవలను అందించడానికి ప్రాథమికంగా నిర్ణయించారు.

1.ఎండోమెంట్ సేవలు:

ఆంధ్రప్రదేశ్‌లోని 7 ప్రధాన దేవాలయాల్లో దర్శనం, వసతి, విరాళాలు, వివిధరకాల సేవల కోసం స్లాట్‌ను బుక్ చేసుకోవడం వంటి సేవలు వాట్సాప్ ద్వారా అందుబాటులోకి వస్తాయి.

2. రెవెన్యూ సేవలు:

పౌరులు వివిధ రకాల సేవల కోసం చేసుకున్న తమ దరఖాస్తుల స్థితిని సులభంగా తనిఖీ చేసుకోవడానికి వీలుకలుగుతుంది. పారదర్శకమైన యాక్సెస్ తో సర్వే నంబర్లు, భూభాగాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంటాయి. సర్వే నంబర్ల ఆధారంగా భూమిని గుర్తించడంలో సహాయం అందుంది. ఈ సమాచారాన్ని స్వతంత్రంగా కనుగొనడంలో వినియోగదారుల యాక్సెస్ మెరుగుపరుస్తారు.కులం, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం అభ్యర్థనలను క్రమబద్ధీకరిస్తారు. జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీ కోసం వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకునే సౌలభ్యం ప్రజలకు లభిస్తుంది.

3. పౌర సరఫరాలు

పౌరులు రేషన్ కార్డ్‌ల కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలనే దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదలయ్యాక రేషన్ కార్డులను జారీ చేయడం, రేషన్ పంపిణీ స్టేటస్ ను అప్ డేట్ వంటి సేవలు అందుబాటులోకి వస్తాయి.

4. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ అఫైర్స్ (ఓండజఆ) కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను చెల్లింపు, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, వాణిజ్య లైసెన్సులు వంటి సేవలు వాట్సాప్ ద్వారా పొందే అవకాశం ఏర్పడుంది.

5. సేవల నమోదు

ప్రభుత్వ శాఖల రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు సంబంధించి చిష్ట్రజీబిబంజూజూను సాంకేతిక భాగస్వామిగా సేవలను అభివృద్ధి చేస్తుంది. భద్రతను నిర్ధారించే రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించి సకాలంలో నోటిఫికేషన్‌లు, సర్టిఫికెట్‌లు జారీ, రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ మొదలైన వాటి కోసం దరఖాస్తు చేయడానికి అవకాశమేర్పడుంది.

6. విద్యుత్ శాఖ

విద్యుత్ శాఖలోని పరిధిలో విద్యుత్ బిల్లు చెల్లింపునకు వాట్సాప్ ద్వారా అవకాశం లభిస్తుంది. ప్రజల అభ్యర్థనల మేరకు జియో లొకేషన్ ఆధారంగా కొత్త హై-టెన్షన్ లైన్‌లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌లను ఇన్‌స్టాల్ చేయడం, ట్రాన్స్‌కో, అంతర్గత కమ్యూనికేషన్ ఛానెల్‌లు, అలర్ట్ సర్వీస్‌లు అందుబాటులోకి వస్తాయి.

7. పరిశ్రమలు

పరిశ్రమల శాఖ ఇప్పటికే ఔట్ రీచ్ కమ్యూనికేషన్ కోసం చాట్‌బాట్‌లను ఉపయోగిస్తోంది. యుటిలిటీ సేవలను ఏకీకృతం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వ్యవస్థాపకుల కోసం సింగిల్ డెస్క్ పోర్టల్‌ను ఏకీకృతం చేయడం కోసం విధివిధానాలు సిద్ధమయ్యాయి. భూమి కేటాయింపు కోసం దరఖాస్తు చేయడం, పెట్టుబడి విధానం, ప్రమోషన్ వంటివాటికి అవకాశం లభిస్తుంది.

8. రవాణాశాఖ

అన్ని రవాణా లైసెన్స్‌లకు సంబంధించిన సేవలు, అనుమతులు ఇప్పటికే ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి, వినియోగదారుల సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి అన్ని ఫేస్‌లెస్ సర్వీస్‌లను చిష్ట్రజీబిబంజూజూతో ఏకీకృతం చేసి సేవలను అందుబాటులోకి తెస్తారు. ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ మోడల్ లో ఎపిఎస్ ఆర్టీసితో మెటా టీమ్ కలిసి పనిచేస్తుంది. టిక్కెట్ బుకింగ్, పార్శిల్ బుకింగ్‌ల కోసం ంఖూఖీఅ లో సేవలను ఏకీకృతం చేస్తారు.

9. పాఠశాల విద్య

తల్లిదండ్రులు, విద్యార్థులు, డిపార్ట్‌మెంట్ కార్యనిర్వాహకులకు ముఖ్యమైన సమాచారాన్ని పంపడం వంటిసేవలు వాట్సాప్‌తో అనుసంధానం చేయడం వల్ల సులభతరమవుతాయి. విద్యార్థుల హాజరు, పనితీరుకు సంబంధించి 7 మిలియన్ల మంది తల్లిదండ్రులతో కమ్యూనికేట్ చేయడానికి మొబైల్ నంబర్‌తో పాటు ఆధార్ ప్రామాణీకరణతో మెసేజింగ్ సిస్టమ్ అందుబాటులోకి వస్తుంది. పాఠ్యప్రణాళిక ఫలితాలను ట్రాక్ చేయడంతోపాటు మెటా బృందం డిజిటల్ నాగ్రిక్ వంటి అదనపు కోర్సులను కూడా అందుబాటులోకి తేవడానికి కృషిచేస్తుంది.

**10. ఉన్నత విద్య**

ప్రవేశ పరీక్షలు, అడ్మిషన్లు మొదలైన వాటి కోసం హెచ్చరికలను షెడ్యూల్ చేయడం వంటి సమాచారం అప్ డేట్ గా తెలుసుకునే అవకాశం లభిస్తుంది.

## హంద్రీనీవా ప్రాజెక్టు కాలువలు పూర్తి సామర్థ్యంతో

# నిర్మించి జిల్లాలో కరువు నివారించాలి



**గుంతకల్లు టౌన్ ప్రజా జ్యోతి (అనందరాజు):** హంద్రీనీవా ప్రాజెక్టు కాలువలు పూర్తి సామర్థ్యంతో నిర్మించి, అనంతపురం జిల్లాలో కరువు నివారించాలని జలసాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని బీరప్ప గుడి ఫంక్షన్ హాల్ లో సదస్సును నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి జలసాధన సమితి కార్యదర్శి బి.సురేష్ సభ అధ్యక్షులుగా వ్యవహరించారు.ఓ పి డి ఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,జలసాధ న సమితి నాయకులు శ్రీనివాసులు,పౌర ప్రగతిశీల వేదిక కార్యదర్శి తారకేష్ మాట్లాడుతూ ఎన్టీ రామా రావు 1988 సంవత్సరంలో హంద్రీనీవా ప్రాజెక్టును ప్రారంభించి నేటికి 35 సంవత్సరాలు అవుతున్న ప్రాజెక్టు మాత్రం ఇప్పటికి పూర్తి కాలేదు.మరల ఇప్పుడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం హంద్రీనీవా కాలువ మల్యాల నుండి జీడిపల్లి రిజర్వాయర్ వరకు ప్రధాన కాలువ సామర్థ్యమును 3850 క్యూసెక్కులకు పరిమితం చేసి జీడిపల్లి రిజర్వాయర్ నుండి చిత్తూరు జిల్లా వరకు ప్రధాన కాలువ లైనింగ్ పనులు చేపట్టడానికి జీవో నెంబర్ 404 , 405ను విడుదల చేయడంతో హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిగా సమాధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవ డం జరిగినది.దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ రాయలసీమ రైతు ప్రయోజనాల కోసం మల్యాల నుంచి జీడిపల్లి రిజర్వాయర్ వరకు పదివేల క్యూసెక్కుల సామర్థ్యంతో కాలువను నిర్మించాలని, జీడిపల్లి రిజర్వాయర్ నుండి చిత్తూరు జిల్లా వరకు 6000 క్యూసెక్కుల సామర్థ్యంతో లైనింగ్ పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ జలసాధన సమితి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమా లను నిర్వహిస్తూ ఈరోజు ఇక్కడ సదస్సును నిర్వహిం చడం జరుగుతున్నదని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హంద్రీనీవా ప్రధాన కాలువను మాల్యాలనుంచి 6300 క్యూసెక్కుల సామర్థ్యంతో నిర్మించాలని జీవోను, పరిపాలన అనుమతినిచ్చిన ఎన్నికల రావడంతో నిలిచిపోవడం జరిగినది. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ జీవోలను రద్దుపరిచి కొత్త జీవోలను ఇవ్వడం జరిగినది. ప్రతిసారి రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రాయలసీమ ప్రాజెక్టుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపుతూ కోస్తా ప్రాంతానికి ఎక్కువగా లబ్ది చేకూరే విధంగా బడ్జెట్ కేటాయింపులు చేస్తూ ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరుగుతున్నది.ఇప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టులకు నిధులను కేటాయించకుండా అమరావతి,కోస్తా ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరుగుతున్నది. రాయలసీమ ప్రాంతాన్ని పూర్తి గా వివక్ష చూపడం జరుగుతు న్నది.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి కైనా రాయలసీమ నదీ ప్రాజెక్టులకు,హంద్రీనీవాకు ఎక్కువ నిధులను కేటాయిం చి అనంతపురం జిల్లాలో 3 లక్షల 45 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాయలసీమ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టే పరిస్థితి ఉన్నది. మరియు ఓ పి డి ఆర్ జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ నాగరాజు,దావీద్,ఆశాబీ, మోహన్ నాయక్ మాట్లాడడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిలాన్, సత్తార్,రామాంజనేయులు, రాందాస్,భాషా,నారాయణ, సాంబ,విశ్వనాథ్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ


### కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటనను వ్యతిరేకించండి




**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** స్థానిక గుంతకల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ రాష్ట్ర పర్యటన వ్యతిరేకించాలని నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి శ్రీనివాసులు, సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి వీరభద్ర స్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డా? బి.ఆర్.అంబేద్కర్ రాజ్యసభలో అవమానకరమైన, అప్రతిష్టాకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా విజయవాడ పర్యటన వ్యతిరేకిస్తూ జనవరి 19న రాష్ట్ర వ్యాపితంగా నిరసనలకు వామపక్ష పార్టీలు పిలుపునిస్తున్నాయి. అంబేద్కర్ను అభిమానించే వారిని ఎగతాళి చేస్తూ, అంబేద్కర్ జపం చేయడం ఫ్యాషన్గా మారిందనీ, ఆ జపం ఏదో దేవుడిని తలుచుకుంటే స్వర్గమన్నా వచ్చేదంటూ అత్యంత అభ్యంతరకరమైన అమిత్ షా వ్యాఖ్యలపై దేశ వ్యాపితంగా ఆగ్రహావేశాలు పెల్లుబికినా, నిరసనలు వెల్లువెత్తినా కేంద్ర బిజెపి వైఖరిలో మార్పులేదు. అన్ని తరగతుల, వర్గాల ప్రజానీకం, సామాజిక, ప్రజాసంఘాలు బిజెపి కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలిని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ మరియు సిపిఎం ,సిపిఐ నాయకులు జగ్గలి రమేష్ కసాపురం రమేష్ సాకే నాగరాజు సురేంద్ర రంగమ్మ, షబ్బీర్ ,అబ్దుల్లా, చంద్ర సిపిఐ నాయకులు రాము రాయల్, దేవేంద్ర, కుల్లాయి స్వామి, రామాంజనేయులు యాదవ్, వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజాన్ని చైతన్య పరిచినసంఘ సంస్కర్త యోగి వేమన.

### యోగి వేమన పుస్తకం ఆవిష్కరణ లో మంత్రి నిమ్మల రామానాయుడు.



**పాలకొల్లు. జనవరి 19. ప్రజాజ్యోతి (కొట్టి రామం.)** తన రచనలతో సమాజాన్ని చైతన్య పరిచిన అభ్యుదయ వాది,ప్రజాకవి యోగి వేమన గొప్ప సంఘ సంస్కర్త అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. కోనసీమ జిల్లా - విశ్వేశ్వరాయపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయులు చెన్నావరపు శ్రీనివాసరావు రూపొందించిన శ్రీ యోగి వేమన ఇంగ్లీషు నుండి తెలుగు అనువాద పుస్తక ప్రతులను జలవనరుల శాఖ మంత్రి కార్యాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో రుగ్మతలను చీల్చి చెండాడిన సంఘసంస్కర్త, కవి మహా యోగి వేమన జీవిత చరిత్రను భావితరాలకు అందించ వలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.వేమన పద్యాలలో సమాజ హితం తో పాటు అలతి పదాల పద్యాలతో అనంతమైన అర్థం ఉంటుందన్నారు.సమాజంలో పాతుకు పోయిన దురాచారాలు,మూఢ నమ్మకాలు, మోసాలు, లోపాలు,తప్పులను వేమన ఎత్తి చూపారన్నారు. వేమన పద్యాలు తెలియని తెలుగు ప్రజలు లేరని, ఆయనను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో గండేటి వెంకటేశ్వరరావు, మామిడిశెట్టి పెద్దిరాజు,వట్టం గణేశ్వర రావు,విన్నకోట వెంకట రమణ,అందెకోట వీరభద్రం, ఉపాధ్యాయులు చెన్నావరపు శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర జంక్షన్ ల వద్ద బారిగేట్లు ఏర్పాటు

- ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- ఆమదాలవలస ఎస్. ఐ బాలరాజు

**ఆమదాలవలస , జనవరి 19 :**రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రమాదకర జంక్షన్ ల వద్ద బారిగేట్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్. ఐ బాలరాజు తెలిపారు. ఈ మేరకు ఆమదాలవలస పట్టణం పరిధిలో కొర్లకోట జంక్షన్ , సెయింట్ ఆన్స్ స్కూల్ జంక్షన్ తో పలు చోట్ల బారిగేట్లును ఉంచడం జరిగిందన్నారు. వాహనదారులు ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని , హెల్మెట్ ను బరువుగా కాకుండా భాద్యతగా భావించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం , ట్రిబుల్ డ్రైవింగ్ ,ర్యాస్ డ్రైవింగ్ మానుకోవాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని సూచించారు.

## పట్టణ పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్



**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** జిల్లా కేంద్రమైన బాపట్ల పురపాలక సంఘ పరిధిలో ఆదివారం మునిసిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు నరాల శెట్టి వారి పాలెం లో గల జిల్లా కోర్టు సముదాయాలను సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు కోర్టు ప్రాంగణాన్ని ఈరోజునుండి శుభ్రపరచాలని చెప్పారు అనంతరం 21వ వార్డు భీమవారిపాలెం లో డ్రైనేజీ పూడిక తీత పనులను దగ్గరుండి పర్యవేక్షించారు ఎప్పటికప్పుడు డ్రైనేజీలను వార్డుల అంతర్గత రోడ్లను శుభ్రపరచాలని తెలియజేశారు అనంతరం ఇండోర్ స్టేడియం ను పరిశీలించి స్టేడియం కు సంబంధించిన సభ్యత్వం వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సి హెచ్ కరుణ పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## యోగి వేమన జయంతి సందర్భంగా నివాళు లర్పించిన సంయుక్త కలెక్టర్





**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** యోగి వేమన పద్యాలు పలకని తెలుగు వారంటూ ఉండరని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు యోగి వేమన జయంతి సందర్భంగా స్థానిక బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో ఆదివారం యోగివేమన చిత్రపటానికి సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ మరియు జిల్లా రెవెన్యూ అధికారి డి గంగాధర్ గౌడ్ పూలమాలవేసి నివాళులర్పించి జ్యోతి వెలిగించారు ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ యోగివేమన తెలుగు భాషలో భారతీయ తత్వవేత్త మరియు కవి అని పేర్కొన్నారు వేమన కవితలు సరళమైన భాష మరియు స్థానిక యాసలను కలిగి ఉంటాయని చెప్పారు అందుకే కవితలు ప్రసిద్ధి చెందాయని తెలిపారు తెలుగువారు వేమన పద్యాలను వల్లేవేస్తూ ఉంటారని చెప్పారు యోగి వేమన జీవిత చరిత్రపై చలనచిత్రం కూడా నిర్మిస్తే బాగుంటుందని సంయుక్త కలెక్టర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జి వి శివలీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని శుభ్రం చేసిన పోలీస్ సిబ్బంది




**ఆమదాలవలస , జనవరి 19:** స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఆమదాలవలస స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఆదివారం నాడు పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉన్న చెత్తను ఎస్. ఐ బాలరాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది శుభ్రపరిచారు. స్వచ్ఛంద్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఎస్. ఐ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.పర్యావరణాన్ని పరిరక్షించడం , పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడం ,ప్రజా ఆరోగ్య రక్షణకై మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.


## వివాహ వేడుకలో రామగౌని సభ్యులు



**గుంతకల్లు టౌన్ జనవరి 19 (ఆనందరాజు):** పట్టణంలోని రైల్వే ఇన్స్టిట్యూట్ నందు వివాహ వేడుకకు టిడిపి నాయకులు సైపుల్ల ప్రత్యేక ఆహ్వానం మేరకు రామగౌని కుటుంబ సభ్యులు గుంతకల్లు మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనాథ్ గౌడ్,20వ వార్డు కౌన్సిలర్ పవన్ గౌడ్, మరియు అనిల్ గౌడ్,సంజీవ్ గౌడ్ తదితరులు హాజరై నూతన దంపతులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో తెదేపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దస్తగిరి స్వామి 7వ ఉరుసు ఉత్సవం





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** దస్తగిరి స్వామి ఏడవ ఉరుసు సందర్భంగా ఈరోజు ఉదయం 4 గంటల నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు అనంతరం భక్తాదులకు తీర్థప్రసాదాలతో పాటు మరియు పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొని ఉరుసు విజయవంతం చేశారు అనంతరం భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో హుస్సేన్ సాబ్ ,ప్రకాష్ ,కొండల్, బండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## టిడిపి మండల మహిళా నాయకురాలు భర్త వియోగం నివాళి అర్పించిన ఎమ్మెల్యే



**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల జిల్లా బాపట్ల మండలం గోపాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల మహిళా నాయకురాలు దండమూడి సంధ్యారాణి భర్త దండమూడి ఆనంద్ బాబు మరణంచగా వారి పార్థివ దేహానికి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనంద్ బాబు కి తెలుగుదేశం పార్టీ ఎ కార్యక్రమానికి పిలుపునిచ్చిన బాధ్యత తీసుకుని విజయవంతం చేయడం లో ముఖ్య పాత్ర పోసించే వారిని తెలిపారు గోపాపురం గ్రామ అభివృద్ధికి ఎంతో పాటు పడిన ఆనంద్ బాబు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అని చెప్పారు వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి తెలియచేసారు ఈ కార్యక్రమంలో కావూరి శ్రీనివాసరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు దగ్గుమల్లి రాణీ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చేనేత వస్త్రాలను ధరించి చేనేతలను ఆదుకుందాం







ఆప్కో షోరూమ్ ను,లేపాక్షి హస్తకల విక్రయ శాలను పరిశీలించిన మంత్రి సవితమ్మ

**తిరుపతి జనవరి 19:** రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ వారంలో ఒక్క రోజైనా చేనేత వస్త్రాలను ధరించి చేనేత కుటుంబాలను ఆదుకుందామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పిలుపునిచ్చారు. తిరుపతి నగరంలో ఆప్కో షోరూమ్ ను , లేపాక్షి హస్తకళా విక్రయ శాలను తనిఖీ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖామాత్యులు శ్రీమతి ఎస్.సవిత . షో రూమ్ లోని అన్ని వస్త్రాలను పరిశీలించారు. ఏ యే వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అమ్మకాలు రోజూ ఏ మేర జరుగుతున్నాయని ఆరా తీశారు. కస్టమర్లతో హుందాగా వ్యవహరించాలని అక్కడి సిబ్బందికి మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు .చేనేత వస్త్రాలు ధరించి చేనేతను కష్టాల నుండి విముక్తి చేద్దామని మంత్రి సవితమ్మ తెలిపారు .ఈ సందర్భంగా షో రూమ్ లో చేనేత వస్త్రాలను కొన్న మంత్రి సవిత ,ఈ కార్యక్రమంలో అధికారులు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు..

# యోగివేమన మన రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టం





వారి మాటలు, పద్యాలు వింటూ పెరగడం భాగ్యం : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

**అనంతపురం, జనవరి 19 :** శ్రీ యోగివేమన మన రాష్ట్రంలో పుట్టడం, మన అదృష్టం అని రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని వారి మాటలు, పద్యాలు వింటూ పెరగడం భాగ్యంగా భావించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, . అన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం జిల్లా పర్యాటకశాఖ వారి ఆధ్వర్యంలో ప్రజాకవి, సంఘసంస్కర్త యోగి వేమన జయంతి సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులను జిల్లా కలెక్టర్ అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. గతంలో కడప యోగి వేమన యూనివర్సిటీ నందు కొన్ని కార్యక్రమాలు, పనులు చేయడం జరిగిందని, తన వంతు బాధ్యతగా చేశానని, అయితే ఇక్కడ ఉన్నటువంటి కవి, రచయిత ఏలూరు యంకన్న ప్రసంగం ద్వారా యోగివేమన గురించి ఇంకా చాలా విషయాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. యోగి వేమన చెప్పిన పద్యాలలో నాలుగు వాక్యాలుగా ఉండి చివరన విశ్వదాభిరామ వినురవేమ అనుపదం వచ్చినట్లు ఉంటాయని, అలాగే కర్ణాటకలో సర్వజ్ఞ కూడా నాలుగు మాటలను నాలుగు పదాలుగా ఏర్పడి చివరన సర్వజ్ఞ అని ఉంటుందని, ఇలా కవులు మంచి మాటలను ఎలా పంచాలో ప్రజలకు అర్థం అయ్యే భాషలో, వాడుక భాషలో ఊహాత్మకంగా యోగి వేమన ప్రజలకు చేరవేయడం జరిగిందని తెలిపారు. యోగివేమన చెప్పిన పద్యాలు, మాటలు చేతిరాతతో కాకుండా ప్రజల నోటి మాటలతో ఒకరి ద్వారా ఇంకొకరికి చిరకాలం గుర్తుండిపోయేలా చేశారన్నారు. సాహిత్యంలో కూడా మూడు యుగాలు ఉన్నాయని, ఆదియుగము, మధ్యయుగము, ఆధునిక యుగము ఉన్నాయని, ఇందులో ఆదియుగములోని సాహిత్యము మధ్యయుగంలో ఉన్నటువంటి ప్రజలకు అందరికీ అర్థమయ్యే విధంగా లేకపోవడంతో జ్ఞానార్జన చేసుకోవడానికి మధ్యయుగంలో యోగివేమన లాంటి కవులు ద్వారా వారు సులభమైన వాడుక భాషలో, పల్లె పల్లెలలో ఉపయోగపడే విధంగా విప్లవం తీసుకువచ్చారని తెలిపారు. అలాంటి యోగివేమన మన



రాష్ట్రంలో పుట్టడం, వారి మాటలు, పద్యాలు వింటూ పెరగడం, భాగ్యంగా భావిస్తామన్నారు. అలాగే ఉమ్మడి అనంతపురం జిల్లా నందు వారి సమాధి గర్వకారణమని తెలిపారు. శ్రీ యోగి వేమన పద్యాలు మారుమూల గ్రామాలలోని ప్రజలు రోజువారీ పనులు చేసేటప్పుడు, మేకలను గొర్రెలను మేపే సమయంలో, ఆవులు కడిగేటప్పుడు, పొలానికి వెళ్లేటప్పుడు ఒకరికొకరు తోడుగా ఒకటిని ఒకరు ఉత్సాహపరిచే పద్యాలను పాడుకుంటూ గడిపే విధంగా యోగివేమన పద్యాలు ఉంటాయని తెలిపారు. 500 సంవత్సరాల పద్యాలు ఇప్పటికీ వాడుకలో ఉన్నాయని, వీటిని ముందుకు తీసుకువెళ్లే బాధ్యత తమపై ఉందని, ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దాదాపు 500 పుస్తకాలు ఉన్నాయని, ఆ పుస్తకాలలో పురాతన చరిత్ర, ఇతిహాసాలతో విషయాలు ఉన్నాయని, ఈ పుస్తకాలకు నెంబర్లు వేసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఒక లైబ్రరీని తయారుచేసి వాటిలోని విషయాలు తెలుసుకుని, మిగతా వారికి తెలియజేసి మన సంస్కృతి, మన భాషను, మన దేశాన్ని, మన రాష్ట్రాన్ని, మన ఊరిని బాగుపరిచే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏఓ అలెగ్జాండర్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి గురుస్వామి శెట్టి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, మెజిస్టీరియల్ విభాగం సూపరింటెండెంట్ వసంతలత, భారత జాతీయ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ సంస్థ సభ్యులు, కవులు ఏలూరు యంకన్న, శ్రీనివాసరెడ్డి, మధుర శ్రీ, కృష్ణమూర్తి, అప్ప స్వామి, రామ్మోహన్ రెడ్డి, రియాజుద్దీన్, కమ్మదూర్ నబి రసూల్, నాగభూషణం, సూర్యనారాయణ రెడ్డి, రషీద్ కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## 21న జర్నలిస్ట్ దేవ ప్రసాద్ సంస్మరణ సభ అనంతలో

**అనంతపురం జనవరి 19:** సీనియర్ పాత్రికేయులు దివంగత నందినేని దేవప్రసాద్ సంస్మరణ సభను ఈ నెల 21న ఉదయం 10.30 గంటలకు అనంతపురం ప్రెస్ క్లబ్ లో నిర్వహిస్తున్నారు. జర్నలిస్ట్ యూనియన్లకు అతీతంగా అన్ని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఫోటో, వీడియో జర్నలిస్టులు అందరూ హాజరయ్యే ఈ సభను పాత్రికేయ కుటుంబం నిర్వహించనుంది. ప్రెస్ క్లబ్




కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి దాదాపు వందలాది మంది పాత్రికేయులు,ఫోటో, వీడియో జర్నలిస్టులు హాజరవరున్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు , ప్రజా ప్రతినిధులు హాజరై ఈ సభలో దాదాపు 30 ఏళ్ల పాటు దివంగత నందినేని ప్రసాద్ జిల్లాకు చేసిన సేవలను గుర్తు చేయనున్నారు. సమాజసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన నందినేని దేవప్రసాద్ వివిధ టీవీ ఛానళ్లకు పాత్రికేయుడిగా పని చేశారు. అంతకుముందు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తెలుగు విద్యార్థి, తెలుగుయువత, టీడీపీ లో చాలా కీలకంగా పనిచేశారు. ఆసమయంలో తమ యావదాస్తిని ఆ పార్టీకి దారపోశారు.జీవితాంతం అవివహితుడిగా ఉండి ప్రెస్ క్లబ్ నే తన నివాసం, అవాసంగా ఏర్పాటు చేసుకొని జిల్లా అభివృద్ధి కోసం తనవంతు కృషి చేసారు..21 వ తేదీన ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం అవుతుందని బోజనానంతరం సభను ముగించనున్నట్టు నిర్వాహకులు సి విశ్వనాథ్, హెచ్ ఆజాద్, తలారి రామంజనేయులు,ఆర్ భోగేశ్వర రెడ్డి, రేపటి రామాంజనేయులు,కాలవ రమణ,వలిపిరెడ్డి నవీన్ రెడ్డి,షఫీఉల్లా, చల్లా కె నాయుడు,జంబుల రమేష్ రెడ్డి,రవిచంద్ర, అనీల్ కుమార్ రెడ్డి,మారుతి రామ్మోహన్ రావు, నందు భాస్కర్ రెడ్డి, కేశవ్, చలివెందుల బాలాంజనేయులు,తదితరులు తెలిపారు.


## శ్రీ విజయదుర్గా పీఠాధిపతి గార్డు గారు కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు

**కోనసీమ జిల్లా రిపోర్టర్ జనవరి 19:** రాయవరం మండలం వెదురుపాక గ్రామానికి చెందిన శ్రీ విజయదుర్గా పీఠాధిపతి గార్డు పుట్టినరోజు సందర్భంగా వారిని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పి వారి ఆశీస్సులు తీసుకున్న అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు.



## స్విమ్స్, విష్ణు నివాసంలలో టిటిడి ఈవో ఆకస్మిక తనిఖీలు





**తిరుపతి జనవరి 19:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిమ్స్ లో రోగులకు వైద్య సేవలు అందిస్తున్న స్విమ్స్, టిటిడి భక్తుల వసతి గృహం విష్ణు నివాసంలలో టిటిడి ఈవో జె.శ్యామల రావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆదివారం వేకువ జామున నిర్వహించిన తనిఖీల్లో టిటిడి ఈవో వెంట టిటిడి అధికారులు, స్విమ్స్ అధికారులు ఉన్నారు. ముందుగా స్విమ్స్ ఆసుపత్రిలో టిటిడి ఈవో, టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం తనిఖీలు చేపట్టారు. రాత్రి సమయాల్లో వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. స్విమ్స్ లోని వార్డుల్లో ఆయా షిఫ్ట్ లలో విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది వివరాలను సూచిక బోర్డుల్లో తప్పనిసరిగా పొందుపరచాలని ఈవో అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి లోపల, బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చికిత్స పొందుతున్న రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, భోజన సౌకర్యాలపై ఈవో రోగులను అడుగగా వారు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్విమ్స్ లోని అత్యవసర సేవల విభాగం, నెఫ్రాలజీ వార్డు, ఐసియూ, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ, కార్డియాలజీ, ఆర్ ఐ సి యూ తదితర వార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఈవో,తిరుపతి జేఈవో వి వీరబ్రహ్మం, స్విమ్స్ డైరెక్టర్ డా.ఆర్వీ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తదితర అధికారులు ఉన్నారు.

### విష్ణు నివాసంలలో ఈవో తనిఖీలు

తిరుపతిలోని శ్రీవారి భక్తుల వసతి సముదాయమైన విష్ణు నివాసంలో భక్తులకు అందుతున్న వసతి సదుపాయం, తదితర సౌకర్యాలను ఆదివారం వేకువ జామున టిటిడి ఈవో, జేఈవో పరిశీలించారు. విష్ణు నివాసంలో గదుల కొరత కారణంగా హాలు, సెల్లార్ లో ఉన్న భక్తులతో ఈవో మాట్లాడారు. సుదూర ప్రాంతాల నుండి శ్రీవారి దర్శనం కోసం వచ్చామని, సర్వదర్శనం టోకెన్లు పూర్తి అయిన నేపథ్యంలో తిరుమలలోని క్యూలైన్ల ద్వారా వెళ్లి దర్శనం చేసుకునేందుకు వెళ్తున్నామన్నారు. సోమవారం తిరుమలలోని క్యూలైన్లలోకి నేరుగా వెళ్లి శ్రీవారిని దర్శించుకునే అవకాశం ఉన్న సమాచారం ఉందా అని ఈవో భక్తులను అడుగగా, విష్ణు నివాసంలో శ్రీవారి దర్శనానికి సంబంధించిన సమాచారంపై నిరంతరం ప్రకటనలు ఇస్తున్నారని తెలిపారు. సోమవారం రోజున తిరుమల క్యూలైన్లులోకి నేరుగా వెళ్లి శ్రీవారి దర్శనం చేసుకోవచ్చనే సమాచారాన్ని భక్తులకు నిరంతరం చేరవేసేలా మైకులు ద్వారా ప్రకటనలు ఇవ్వాలని ఈవో అధికారులను ఆదేశించారు. టిటిడి ఈవో చేపట్టిన తనిఖీల్లో టిటిడి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ యువ నేత పరిటాల శ్రీ రామ్ కు ఘన స్వాగతం!




**ధర్మవరం జనవరి 19:** ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలం చిల్లవారిపల్లె గ్రామంలో ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మహిళలు పరిటాల శ్రీరామ్ కు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు శివశంకర్ ఏర్పాటుచేసిన విందు కార్యక్రమానికి పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. .అనంతరం పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాల గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.

## రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షునిగా సంజీవరెడ్డి ఎన్నిక



: ప్రెసిడెంట్ గా గౌని సంజీవరెడ్డి, సెక్రటరీగా పుట్లూరు హరిప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ గా కే.శ్రీనివాసమూర్తి, ఇతర సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక

**అనంతపురం, జనవరి 19 :** అనంతపురం నగరంలోని కృష్ణ కళామందిర్ లో ఆదివారం జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్ & కల్చరల్ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలలో రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్ & కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా గౌని సంజీవరెడ్డి, సెక్రటరీగా పుట్లూరు హరిప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ గా కే.శ్రీనివాసమూర్తి, వైస్ ప్రెసిడెంట్ లుగా టీ. హరిప్రసాద్, ఎన్. చంద్రరేఖ, పి. మూర్తి ప్రసాద్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీలుగా పి.నారాయణస్వామి, ఎస్.షాహిద్ అక్రమ్, డి.భరత్ ఎన్నికలలో పోటీ చేయగా, సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నికైన



రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్ & కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్, వైస్ ప్రెసిడెంట్ లు, జాయింట్ సెక్రెటరీలను డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓ కేశవ నాయుడు, తదితరులు అభినందించారు. జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్ & కల్చరల్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని వారు సూచించారు.

# బలహీన వర్గాల వారిని ముఖ్యమంత్రి చేయండి

**లోకేష్ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వారిని ఉప ముఖ్యమంత్రులు గా చేయండి.**

**కూటమి ప్రభుత్వంకు రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (RPS ) వ్యవస్థాపకులు, డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి.**

**అనంతపురం జనవరి 19:** రాజ్యాంగం ప్రకారం సామాజిక న్యాయం అంటే మెజారిటీ ప్రజలకు మెజారిటీ వాటా ధక్కాలి, ముక్యంగా అధ్రప్రదేశ్ చరిత్ర లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కానీ విభజన ఆంధ్రప్రదేశ్ లో కానీ 56%శాతం ఉన్న బలహీన వర్గాల ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి ఇవ్వడం రాజకీయ పార్టీల కర్తవ్యం. ఎందుకంటె గత 75సంవత్సరాలనుండి ముఖ్యమంత్రులు కావడానికి బలహీన వర్గాల ఓట్లు మీకు ఉపయోగ పడ్డాయి.

ఇప్పుడు కూటమి ప్రభుత్వం మెజారిటీ స్థానాలు గెలిచి అధికారం చేపట్టడానికి కారణం బలహీన వర్గాలకు చెందిన ఓట్లు కీలకం ఇలాంటి తరుణంలో చంద్రబాబు నాయుడు గారు నాలుగు సార్లు ముఖ్యమంత్రి కావడానికి ఎంతో ఉపయోగ పడ్డ బలహీన వర్గాలు ఇప్పుడు వారి ఋణం తీర్చుకొనే అవకాశం చంద్రబాబు కు వచ్చింది. ఎందుకంటె అయన వయసు పైబడి పాలన కోసం సమయం కేటాయించ లేక ఇబ్బంది పడుతున్న సందర్భంలో లోకేష్ గారిని ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వండి అని ఆ పార్టీ నేతలు బాబు గారి పైన ఒత్తిడి తీసుకోని రావడం జరుగుతుంది. ఇలాంటి తరుణం లో ఇప్పటికే కాపు సామాజిక వర్గానికి చెందిన పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి గా ఉన్నారు. ఇప్పుడు నారా లోకేష్ కి ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తే బాగుంటుంది. ఎందుకు అంటే తెలుగు దేశం పార్టీ పునాదులు బీసీ ఓట్ల పై ఆధారపడి ఉన్నాయి. అలాంటి పార్టీ కోసం బలహీన వర్గాలు ఎన్నో త్యాగాలు కూడా చేసారు. ఎందరో ప్రాణ లు సైతం పోగొట్టుకున్న కొని పార్టీ కోసం ప్రాణ త్యాగం కూడా చేశారు. తెలుగు దేశం పార్టీ కోసం ఎక్కువ నష్ట పోయింది కూడా బలహీన వర్గాల ప్రజలే కాబట్టి వారి ఋణం ఇలాంటి సమయం లో తీసుకొనే అవకాశం తెలుగు దేశం పార్టీ కి వచ్చింది. అందుకే చంద్రబాబు గారు ముఖ్యమంత్రి పదవి ని బలహీన వర్గాల కు అప్పగించి, SC ST, మైనార్టీ వర్గం వారికీ ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చి అపుడు మీ పార్టీ, మీరు సామాజిక న్యాయం అమలు కోసం ముందుకు వచ్చినట్లు.ఆ విధమైన నిర్ణయం చంద్రబాబు తీసుకొని చరిత్ర సృష్టించాలని, ఇప్పటికే బాబు అనేక రికార్డ్ లు



సృష్టించారు, ఇది కూడా బాబు కే సాధ్యం అవుతుంది అని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పోతుల నాగరాజు కూటమి ప్రభుత్వంకు, తెలుగు దేశం, జనసేన, బీజేపీ పార్టీ ల అధ్యక్షులకు కూడా విన్నపం చేయడం జరుగుతుంది. రాష్ట్రం లో వెంటనే బలహీన వర్గాల కు చెందిన అభ్యర్థి ని ముఖ్యమంత్రి గా ప్రకటించాలని అపుడే సామాజిక న్యాయం అమలు జరిగింది అని మేము భావిస్తాం. అని డాక్టర్ పోతుల నాగరాజు అన్నారు

# ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ని కలిసిన వైసిపి నాయకులు.!

**వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయి కుమార్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి**

**మాజీ ఎమ్మెల్యే కలిసేందుకు భారీగా తరలి వచ్చిన వైసీపీ శ్రేణులు.**



**ధర్మవరం జనవరి 19:** పట్టణం ఎస్బిఐ కాలనీలో గల మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి కార్యాలయంలో నందు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ను వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి దుశ్యాలతో సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ నియమించడం సంతోషకరంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి మాసపల్లి సాయి కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైసీపీ శ్రేణులను వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నాపై నమ్మకంతో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎలక్షన్లో వైసిపి పార్టీ గెలుపు కోసం, వైసిపి పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. వైఎస్ఆర్సీపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్న తర్వాత నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గజ్జల శివ, కత్తే పెద్దన్న, వైఎస్ఆర్సిపి నాయకులు చిన్నూరు తిమ్మన్న, చిన్నూర్ రమేష్, దాసరి శ్రీనివాసులు, పెద్దిరెడ్డి గారి శ్రీనివాసులు, సాగ శ్రీనివాసులు, యంబ తిరుపాలు, బుగ్గ నాగభూషణం, దేవరకొండ రమేష్ ఆకుల రామలింగా, ఆకుల రవి, చందు, కలిగిపుల శివ, జ్యోతి మల్లికార్జున, ఓం ప్రకాష్, కుమార్, హరీష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యోగి వేమనకు ఘన నివాళి





**మానవుని హీన స్థితికి కారణమైన వ్యవస్థలపై తిరుగుబాటు చేసిన మహనీయుడు**

**స్త్రీల గురించి సాంప్రదాయవాది**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి, జనవరి 19:** మానవుని హీన స్థితికి కారణమైన వ్యవస్థలపై తిరుగుబాటు చేసిన మహనీయుడుప్రజా కవి యోగి వేమన అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు.శ్రీ యోగి వేమన జయంతిని పుట్టపర్తి కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లోఆదివారం ఉదయం జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత యోగి వేమన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పూల మాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డి ఆర్ ఓ విజయ సారధి, జిల్లా టూరిజం ప్రతినిధి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు జాతిని, తెలుగువారి కీర్తిని దశదిశలా తీసుకెళ్లిన మహాకవి యోగి వేమన అని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను తన పద్య రూపంలో రచించి ప్రజా కవిగా గుర్తింపబడ్డారని పేర్కొన్నారు. ముఖ్యంగా "విశ్వదాభిరామ వినురవేమ" అనే మాట వినని తెలుగువారు ఉండరని, ఒక్క వేమన పద్యం కూడా రాని తెలుగు వారు ఉండరని లోకోక్తి ఉందని తెలిపారు. వేమన కవి రచించిన పద్యాలకు ఉన్న ప్రజాదరణ మాటల్లో చెప్పలేమన్నారు. ప్రజాకవి వేమన పద్యాల తెలుగు సాహిత్యం 17 శతాబ్దంలో రచించబడినప్పటికిని నేటి సామాన్య ప్రజానీకం నోటి వెంట పద్యాలు పలకరించిన ఘనుడు మన యోగి వేమన కవి అని అభివర్ణించారు. తెలుగు గడ్డపై 1367 సంవత్సరం జనవరి 14 న గుంటూరు జిల్లా కొండవీడులో జన్మించి .శ్రీ సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం లోని కటారుపల్లిలో యోగివేమన జీవ సమాధి అయినట్లు తెలిపారు. యోగి వేమన జీవ సమాధి కాలము నుండి ప్రస్తుతం వరకు కూడా ఆ ప్రాంత ప్రజలు సమాధి వద్ద అఖండ జ్యోతిని వెలిగించడం జరుగుతున్నదని తెలిపారు. వేమన పద్యాలు లోక నీతులు. సామాజిక చైతన్యం వేమన పద్యాల లక్షణం. సమాజంలోని అన్ని సమస్యలు భిన్న కోణాలలో పద్యాలన్నీ ఆట వెలది చందంలోనే చెప్పాడు. వేమన పద్యాల సందేశాలను నేటి యువతతో పాటు భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, సంబంధిత అధికారులు, కలెక్టరేట్లోని అన్ని సెక్షన్ విభాగాల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మనసు లోని మాట (మన్ కీ బాత్) వీక్షించిన బిజెపి నాయకులు


**ధర్మవరం జనవరి 19:** ఆదివారం రోజున ప్రియతమ భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో ప్రతి నెల దూరదర్శన్ లో నిర్వహించే మన్ కీ బాత్ (మనసు లోని మాట)లిప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే కార్యక్రమాన్ని రిపబ్లిక్ డే కావడంతో ఈరోజు నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ధర్మవరం పట్టణంలోని 28 వ వార్డ్ లో 235,236,237 బూత్ లలో లిబిజెపి పట్టణ అధ్యక్షుడు జింక చంద్రశేఖర్ ,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షడు సాకే ఓబులేసు, శంకర చంద్ర శేఖర్, మహేష్ ప్రజాపతి, నాగమణి,సుబ్రమణ్యం,చంద్రమహేశ్ , చిట్టా ప్రసాద్, రవికుమార్, సాయి తదితరులు వీక్షించారు.



## ఓటమి విజయానికి తొలి మెట్టు

**మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**క్రికెట్ ఫైనల్ లో కొత్త చెరువు పై గెలుపొందిన నల్లమాడ జట్టుకు విన్నర్స్ రూ.20116 లను నగదును అందజేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**





**కదిరి జనవరి:19:** క్రీడలు మనిషికి మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. నల్లమాడ లో నిర్వహించిన పల్లె సింధూర రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ క్రీడలు మనిషికి మానసిక ఉల్లాసాన్ని ఆరోగ్యాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. ఓటమి ప్రతి విజయానికి తొలిమెట్టు అన్నారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. క్రికెట్ టోర్నమెంట్లో మొత్తం 36 జట్లు పాల్గొని ఫైనల్ లో కొత్త చెరువు జట్టుపై గెలుపొందిన నల్లమాడ జట్టుకు విన్నర్ గా రూ.20116 లను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. రన్నర్ గా నిలిచిన కొత్త చెరువు జట్టుకు రూ.10116 లను మాజీ మంత్రి అందజేశారు. నగదు తోపాటు అత్యంత ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు మెడల్స్ ,ప్రోత్సాహక బహుమతులు మాజీ మంత్రి అందజేశారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులు మంజునాథ్ రెడ్డి ,అబ్బాస్ , మైలె శంకర్ ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తోపాటు సీఐ నరేందర్ రెడ్డి, మండల కన్వీనర్ మైలే శంకర్ , మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్, సలాం ఖాన్ , చాముల నాయక్ రిటైర్డ్ ఉపాధ్యాయుడు లక్ష్మన్న, అబ్బాస్,బుట్టి నాగభూషణం,,పాపారాయుడు, కేశవ రెడ్డి, రమణ ,ప్రసాద్ రెడ్డి ,మధు ,శ్రీరాములు ,రామచంద్ర , చంద్ర ,మహేష్ , మల్లి, హరి మణెమ్మ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం గురువులను సత్కరించిన నాటి విద్యార్థులు



**తూర్పుగోదావరి జిల్లా జనవరి 19:** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు ఉన్నత పాఠశాలలో 1977-78 లో పదవ తరగతి చదివిన విద్యార్థులు 47 ఏళ్లకు ఆత్మీయంగా కలుసుకున్నారు. బిక్కవోలు ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఒకరినొకరు అరే ఒరే అంటూ పలకరించుకుంటూ తాము చదువుకున్న నాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన గురువులను సత్కరించి కార్యక్రమ ఏర్పాటుకు కృషి చేసిన తమ మిత్రులను అభినందించారు. అనంతరం ఆత్మీయ కలయక లో పాల్గొన్న పూర్వ విద్యార్థులంతా కుటుంబ సమేతంగా పిల్లా పాపలతో సందడి చేస్తూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు.

## టిటిడికి రూ.6 కోట్ల విరాళం




**తిరుపతి జనవరి 19:** చెన్నైకి చెందిన దాత శ్రీ వర్ధమాన్ జైన్ ఆదివారం టిటిడి ట్రస్టులకు రూ.6 కోట్లు విరాళంగా అందించారు. తిరుమల ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆయన ఎస్వీబీసీ కోసం రూ.5 కోట్లు, ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్ కోసం రూ. కోటి విలువైన డిడిలను టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. టిటిడి ట్రస్టులకు గతంలో దాత అనేక మార్లు విరాళంగా అందజేశారు.

## శ్రీ విజయదుర్గాపీఠాధిపతి జన్మదిన వేడుకల్లోఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు



**కోనసీమ జిల్లా రిపోర్టర్ జనవరి 19:** డా" బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వెదురుపాకలో శ్రీ గాయత్రి ఆస్థానంలో శ్రీ విజయ దుర్గ పీఠంలో శ్రీ విజయదుర్గ అమ్మ వారిని దర్శించుకుని, శ్రీ విజయ దుర్గ పిఠాధిపతులు శ్రీ గాడ్ జన్మ దినోత్సవం సందర్భంగా ఆయన మరియు గరికిపాటి నరసింహారావు లో ఆశీర్వాదం పొందిన అనపర్తి ఎమ్మెల్యే శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు.

## మానవతను చాటుకున్న "ధర్మవరం "సంధా రాఘవ.



**ధర్మవరం జనవరి 19:** పట్టణంలోని వైయస్సార్ కాలనీకి చెందిన శ్రీరాములు అనే వ్యక్తి అనాధగా మృతి చెందారు. సంతానం లేకపోవడంతో కట్టుకున్న భార్య అనారోగ్యంతో హాస్పిటల్ లో ఉండడంతో అంత్యక్రియలకు జరపడానికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని తారక్ చేయూత ట్రస్ట్ అధ్యక్షులు రామాంజి,కు ఈ విషయం తెలిసి వెంటనే ప్రముఖ పట్టణ దానశీలి అయిన సంద రాఘవ దృష్టికి తారక్ చేయూత వారు తెలియజేయడంతో, వెంటనే అంత్యక్రియల నిమిత్తం 6000 రూపాయలను కుటుంబ సభ్యులకు ట్రస్టు ద్వారా సందారాఘవ అందజేశారు. ఈ సందర్భంగా తారక్ చేయూత ట్రస్ట్ వారు సంధా రాఘవ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆర్టీసీకి కాసుల వర్షం




**వరంగల్ :** వరంగల్ ఆర్టీసీకి సంక్రాంతి పండుగ కాసుల వర్షాన్ని కురిపించింది. సంక్రాంతి పండుగ రద్దీ నేపథ్యంలో దాదాపు వారం రోజుల పాటు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపించగా.. గతంతో పోలిస్తే ఈసారి పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరింది.వరంగల్ రీజియన్ పరిధిలో హనుమకొండ, వరంగల్1, వరంగల్ 2, పరకాల, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్, నర్సంపేట, తొర్రూరు .. ఇలా మొత్తం 9 డిపోలు ఉండగా.. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఈ నెల 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది.వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను ఆదేశాల మేరకు పండుగ నేపథ్యంలో మొత్తంగా 927 బస్సులు 26.61 లక్షల కిలోమీటర్ల మేర నడిపించగా.. వారం రోజుల సమయంలో మొత్తంగా 26.42 లక్షల మంది ప్రయాణించారు. అందులో రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించగా.. ఓవరాల్ గా 16.30 లక్షల మంది మహిళలు ఆర్టీసీ సేవలను వినియోగించుకున్నారు.ఇదిలా ఉంటే వరంగల్ రీజియన్ కు సాధారణ రోజుల్లో ప్రతి రోజు రూ.2 కోట్ల వరకు ఆదాయం వస్తుండగా.. కేవలం ఈ ఏడు రోజుల్లో రూ.16.47 కోట్ల ఆదాయం రావడం గమనార్హం. ఇందులో మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయాణించిన 16.30 లక్షల మంది నుంచి రూ.7.6 కోట్ల ఆదాయం రాగా.. టికెట్ ఛార్జీలు చెల్లించి ప్రయాణించిన 10.12 లక్షల మంది నుంచి రూ.8.86 కోట్ల లాభం వచ్చింది.వరంగల్ రీజియన్ పరిధిలోని తొమ్మిది డిపోల్లో అత్యధికంగా వరంగల్ ? 2 డిపో నుంచే ఆదాయం సమకూరింది. వరంగల్ 2 డిపో నుంచి బస్సులు 4.82 లక్షల కిలోమీటర్లు బస్సు సర్వీసులు నడవగా రూ.2.86 కోట్ల ఆదాయం వచ్చింది. వరంగల్ 1 డిపో నుంచి బస్సులు 3.72 లక్షల కిలో మీటర్లు నడవగా రూ.2.26 కోట్ల లాభం వచ్చింది.హనుమకొండ డిపో నుంచి 1.98 కోట్లు, జనగామ డిపో నుంచి 1.90 కోట్లు, తొర్రూరు నుంచి 1.84 కోట్లు, భూపాలపల్లి డిపో నుంచి రూ.1.64 కోట్లు, నర్సంపేట డిపో నుంచి రూ.1.63 కోట్లు, పరకాల డిపో నుంచి రూ.1.21 కోట్లు, మహబూబాబాద్ డిపో నుంచి 1.13 కోట్ల వరకు ఆదాయం వచ్చింది. ఇదిలాఉంటే హనుమకొండ డిపో పరిధిలో నడిచిన బస్సుల్లో అత్యధికంగా 4.36 లక్షల మంది ప్రయాణం చేయగా.. అత్యల్పంగా తొర్రూరు డిపో నుంచి 2.43 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగించుకున్నారు.కాగా సమష్టి కృషి తోనే ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు నడిపించామని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. రద్దీ రూట్లపై ఎక్కువ ఫోకస్ పెట్టి బస్సులు తిప్పినట్లు పేర్కొంటున్నారు. కాగా ఆర్టీసీకి పెద్ద ఎత్తున ఆదాయం సమకూరడంతో ఆఫీసర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ నుంచే మార్పు



**హైదరాబాద్ :** కింది మీద పడి పదేళ్ల తర్వాత పార్టీ పవర్‌లోకి వచ్చింది. వన్ ఈయర్ పాలన కూడా కంప్లీట్ అయింది. అయినా పార్టీ పరంగా ఏదో లోటు ఉందని భావిస్తోందట హస్తం పార్టీ హైకమాండ్. పార్టీలో ప్రక్షాళన చేయాలని ఫిక్స్ అయ్యారట. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ నుంచే మార్పులు, చేర్పులు మొదలు పెడుతారని చర్చ జరుగుతోంది. త్వరలోనే టీపీసీసీ పూర్తిస్థాయి కార్యవర్గ ఏర్పాటు చేస్తారట. అంత కంటే ముందే ఏఐసీసీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షిని తప్పిస్తారన్న టాక్ వినిపిస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వచ్చి ఏడాది అయిపోయింది. పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు చేపట్టి కూడా 4 నెలలు దాటిపోయింది. అయినా ఇప్పటివరకు పీసీసీ కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయలేదు. గతంలో పీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి ఉన్నప్పుడు నియమించిన పాత కార్యవర్గమే కొనసాగుతూ వస్తోంది. రాష్ట్ర కాంగ్రెస్‌కు కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రయత్నించినప్పటికీ అధిష్టానం నుంచి గ్రీన్‌సిగ్నల్ రాలేదట. దీంతో పార్టీ పదవులపై ఆశలు పెట్టుకున్న ఆశావహులంతా ఇంకెప్పుడు ఢిల్లీ పెద్దల నుంచి అనుమతి లభిస్తుందా అని ఆశగా ఎదురు చూస్తున్నారట.ఇటీవల ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం తర్వాత దేశవ్యాప్తంగా పార్టీని పూర్తిస్థాయి లో ప్రక్షాళన చేయాలని నిర్ణయించిందట హైకమాండ్. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడంపై దృష్టిపెట్టిన అధిష్టానం పెద్దలు..ముందుగా చాలా రాష్ట్రాల పార్టీ వ్యవహారాల ఇంచార్జ్‌లు, ప్రధాన కార్యదర్శులను మార్చాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణలో కూడా త్వరలోనే భారీ మార్పులు, చేర్పులు ఉంటాయనే సంకేతాలు ఇచ్చారట. అయితే పీసీసీ ప్రక్షాళన కంటే ముందు తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షీని మార్చాలని అధిష్టానం భావిస్తున్నట్లు టాక్.దీపా దాస్ మున్షీని తప్పించాలని ఢిల్లీ పెద్దలు నిర్ణయించడానికి చాలా కారణాలు ఉన్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. చాలామంది తెలంగాణ కాంగ్రెస్ నేతలు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్‌మున్షీ వైఖరిపై అసంతృప్తితో ఉన్నారట. అధికార పార్టీకి ఇంచార్జ్‌గా ఉన్న దీపా దాస్ మున్షి వ్యవహరించే తీరు ఇది కాదన్నది మెజార్టీ నేతల అభిప్రాయంగా తెలుస్తోంది.పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేయడంలో ఆమె ఫెయిల్ అయ్యారని భావిస్తున్నారట నేతలు. ఎన్నికల సమయంలో కొంతమందికి పట్టుబట్టి టికెట్లు ఇప్పించారని, ఇప్పుడు కూడా మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో తనకు నచ్చిన కొన్ని పేర్లను తెర మీదకి తెస్తున్నారంటూ సీనియర్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి లాంటి వారు ఈ విషయాన్ని బహిరంగంగానే చెప్పేయడం పార్టీలో చర్చనీయాంశమైంది. పార్టీలో సీనియర్లను ఏ మాత్రం పట్టించుకోకుండా..దీపా దాస్ మున్షి తనకంటూ ఓ వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారని పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డి సహా, మంత్రులు, ప్రభుత్వంలో కీలకంగా ఉన్నవారితో దీపా దాస్‌కు ఏ మాత్రం కోఆర్డినేషన్ లేదని అంటున్నారు. అందుకే ప్రభుత్వానికి, పార్టీకి మధ్య సమన్వయం లోపించిందని నేతలు వాపోతున్నారు. ఈ విషయాలన్నీ నేతలు వరుసగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడంతో ఢిల్లీ పెద్దలు కూడా దీపాదాస్ తీరుపై నివేదిక తెప్పించుకున్నారని తెలుస్తోంది.అందులో భాగంగానే మొన్న గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశానికి ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రత్యేకంగా హాజరయ్యారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికి పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీని తప్పించి..తెలంగాణ కాంగ్రెస్‌లో ప్రక్షాళన మొదలుపెడుతామని ఢిల్లీ నుంచి సంకేతాలు వస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో త్వరలోనే పీసీసీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తారని..ఆశల పల్లకిలో ఉన్నారు ఆశావహులు. అయితే దీపాదాస్ మున్షిని తప్పిస్తారా ఒకవేళ తప్పిస్తే ఇంచార్జ్‌గా రాబోయే నేత ఎవరనేది ఆసక్తిరేపుతోంది.

# హ్యాట్సాఫ్ హైదరాబాద్ మెట్రో



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీ ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. కొన్ని ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద గంటలకొద్దీ వేచి చూడాల్సిన పరిస్థితి. అత్యవసర సమయాల్లో నగరంలోని ఓ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరుకోవటం చాలా కష్టమైన పని. అంబులెన్స్ వంటి ఎమర్జెన్సీ వాహనాలు సైతం వేగంగా వెళ్లలేని పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో హైదరాబాద్ మెట్రో ఓ వ్యక్తికి ప్రాణం పోసింది. గ్రీన్ ఛానెల్ ద్వారా మెట్రోలో గుండెను తరలించటంతో వ్యక్తి ప్రాణం నిలిచింది. ఎల్బీనగర్ నుంచి లక్డీకపూల్ వరకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి సకాలంలో గుండె మార్పిడి చేయటంతో వ్యక్తికి పునర్జన్మను ప్రసాదించినట్లయింది.వివరాల్లోకి వెళితే.. జనవరి 17న రాత్రి 8-9 గంటల సమయంలో ఒః నగర్‌లోని కామినేని హాస్పిటల్‌లో ఓ వ్యక్తి బ్రెయిన్ డెడ్ కావటంతో అతడి అవయవదానానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. లక్డీకపుల్‌లోని గ్లెనీగల్స్ గ్లోబల్ హాస్పిటల్‌లో ఓ వ్యక్తి హృదయ సంబంధిత సమస్యలతో బాధపడుతుండటంతో అతడికి దాత గుండెను అమర్చాలని డాక్టర్లు భావించారు. అయితే ఎల్బీనగర్ నుంచి గ్లెనీగల్స్ ఆసుపత్రికి గుండెను తరలించటం సవాల్‌గా మారింది. ఈ దారిలో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. సకాలంలో గుండెను తరలించకపోతే ఉపయోగం ఉండదు. దీంతో హాస్పిటల్ సిబ్బంది ఎల్బీనగర్ మెట్రోను ఆశ్రయించారు. వ్యక్తి ప్రాణం కాపాడేందుకు సహకరించాలని కోరారు.దీంతో వేగంగా స్పందించిన మెట్రో అధికారులు.. రాత్రి 9.30 గంటల ప్రాంతంలో ఎల్బీనగర్ నుంచి లక్డీకపూల్ వరకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశారు. మె?త్తం ఎల్బీనగర్ నుంచి 13 స్టేషన్లు.. 13 కిలోమీటర్లు.. 13 నిమిషాల్లో లక్డీకపూల్ హాస్పిటల్‌కు గుండెను చేర్చారు. వ్యక్తి ప్రాణాలను రక్షించే క్రమంలో క్లిష్టమైన సమయాన్ని ఆదా చేశారు. ఈ మేరకు హైదరాబాద్ మెట్రో అధికారులు ప్రకటన విడుదల చేశారు. అత్యవసర సేవలకు మద్దతు ఇవ్వడానికి ఒడు మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను ఉపయోగించుకోవడం ద్వారా హైదరాబాద్ మెట్రో సమాజ సంక్షేమానికి దోహదపడుతుందన్నారు.హైదరాబాద్ మెట్రో ప్రతినిత్యం లక్షల మందిని గమ్యస్థానాలకు చేరుస్తోంది. ట్రాఫిక్ రద్దీ లేకుండా నగరం ఓ మూల నుంచి మరో మూలకు చేరుకునేందుకు చాలా మంది మెట్రోను ఆశ్రయిస్తుంటారు. ప్రతి నిత్యం ఎల్బీనగర్-మియాపూర్, ఎంజీబీఎస్-జేబీఎస్, నాగోల్-రాయదుర్గం మూడు కారిడార్లలో దాదాపు 5 లక్షల మంది ప్రయాణాలు సాగిస్తున్నారు. మెట్రోకు ఉన్న ఆదరణ దృష్ట్యా ఫేజ్-లో మరిన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది.

## కొత్త రేషన్ కార్డుల మంజూరుకు రంగం



**హైదరాబాద్ :** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల మంజూరుకు రంగం సిద్ధమవుతోంది. ఈనెల 26వ తేదీ నుంచే ఈ ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈలోపే అర్హులను గుర్తించే దిశగా సర్కార్ అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవలనే మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. ఇందుకు అనుగుణం గా?. జిల్లాల వారీగా కొత్త కార్డులకు ఎవరు అర్హులుగా ఉన్నారనే దానిపై పౌరసరఫరాల శాఖ కసరత్తు చేపట్టింది. ఈ మేరకు ప్రాథమిక వివరాలతో కూడిన జాబితాలను సిద్ధం చేసినట్లు తెలిసింది.రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు ఎంతో కాలంగా కొత్త కార్డుల కోసం ఎదురుచూస్తున్నాయి. ప్రజాపాలన కార్యక్రమంలో అనేక మంది దరఖాస్తులు ఇచ్చారు. నిర్ణీత ఫామ్ లో కాకుండా? తెల్ల కాగితంపైనే రేషన్ కార్డుల కోసం అప్లికేషన్ ఇచ్చారు. అయితే వీటి విషయంలో సర్కార్ నుంచి అధికారికంగా క్లారిటీ రాలేదు. అయితే తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాల్లో మాత్రం?.సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా జారీ చేయాలని నిర్ణయించింది. దీంతో సరికొత్త పద్ధతిలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ షురూ కానుంది.గత కొద్ది రోజుల కిందటే రాష్ట్రవ్యాప్తంగానూ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు. కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను సేకరించారు. అయితే ఈ వివరాల ఆధారంగా? పౌరసరఫరాల శాఖ ప్రాథమిక జాబితాలను సిద్ధం చేసినట్లు తెలిసింది. దాదాపు 6 లక్షలకుపైగా కుటుంబాలు కొత్త కార్డులకు అర్హమైనవిగా గుర్తించింది. ఈ జాబితాలు ఇప్పటికే జిల్లాలకు చేరినట్లు తెలిసింది.పౌరసరఫరాల శాఖ సిద్ధం చేసిన ప్రాథమిక జాబితాలను జిల్లా అధికారులు పరిశీలిస్తారు. గ్రామాలవారీగా లిస్టులను పంపుతారు. ఈ జాబితాలను గ్రామసభల ముందు ఉంచుతారు. పట్టణాల్లో అయితే బస్తీ సభల్లో ఉంచుతారు. ఇక్కడ లిస్ట్ ను చదివి వినిపించి?. ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తారు. అభ్యంతరాల స్వీకరణ తర్వాత తుది జాబితా ఖరారవుతుంది. ఈ ప్రక్రియ జనవరి 20 నుంచి ప్రారంభం కానుంది. ఆ తర్వాత ఈ లిస్టులను జిల్లా కలెక్టర్లకు చేరుతాయి. కలెక్టర్లు పంపే లిస్ట్ ఆధారంగా పౌరసరఫరాల శాఖ? కొత్త కార్డులను మంజూరు చేస్తుంది. ఈ ప్రక్రియ జనవరి 26న నుంచి ప్రారంభమవుతుంది.ఇప్పటికే ఉన్న కార్డుల్లో పేర్లు మార్పు చేర్పుల దరఖాస్తులను ఆమోదించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. పెళ్లి అనంతరం పుట్టింటి కార్డులో పేరు తొలిగించి, అత్తింటి కార్డుల్లో పేర్లు జోడించాలని దరఖాస్తు చేసుకున్నారు. వీటి విషయంలో కూడా సర్కార్ నిర్ణయం తీసుకోనుంది. మరోవైపు రేషన్ కార్డుల డిజైన్ సైతం మారనుంది. గతంలో ఎలక్ట్రానిక్ రూపంలో కార్డులు జారీ చేశారు. ప్రస్తుతం రీడిజైన్ చేసి ఫిజికల్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తెలుస్తోంది.

## మరో ఫ్లై ఓవర్ రెడీ...

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయి. అయితే నగరవాసులకు ట్రాఫిక్ ఫ్రీ జర్నీ అందించడానికి తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతూనే ఉంది. ఈ క్రమంలోనే ఫ్లైఓవర్, అండర్ పాస్‌లు, స్కైవేలు.. ఇలా ఎన్నోరకాల చర్యలు తీసుకుంటోంది. రద్దీగా ఉండే జంక్షన్ల వద్ద అనేక ఫ్లైఓవర్లు నిర్మించడం వల్ల ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టే ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే నగరంలో ఇప్పటికే చాలా ఫ్లైఓవర్లు అందుబాటులోకి రాగా.. తాజాగా మరొకటి రెడీ అయింది. త్వరలోనే ప్రారంభోత్సవం జరుపుకుని.. వాహనదారుల ట్రాఫిక్ తిప్పలకు అడ్డుకట్ట వేయనుంది. ఇందులో భాగంగానే అంబర్‌పేట్ ఫ్లై ఓవర్ త్వరలోనే వాహనదారులకు అందుబాటులోకి రానుంది4 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఈ అంబర్‌పేట ఫ్లైఓవర్ పనులు ఈ మధ్యే పూర్తి అయ్యాయి. రూ.445 కోట్లతో గోల్నాక నుంచి ఛే నంబర్ జంక్షన్ మీదుగా ముఖ్రం హోటల్ వరకు ఈ ఫ్లై ఓవర్‌ను నిర్మించారు. మొత్తంగా 1.625 కిలోమీటర్ల పొడవుతో నాలుగు లేన్లతో ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తి చేసుకుంది. కేంద్ర ప్రభుత్వ నిధులతో కోర్ సిటీలో నేషనల్ హైవే అథారిటీ నిర్మించిన మొట్టమొదటి ఫ్లై ఓవర్ ఇదే కావడం గమనార్హం. అయితే ఈ ఫ్లైఓవర్ భూసేకరణకు కావాల్సిన రూ.140 కోట్లను మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే సమకూర్చింది.అయితే ఈ అంబర్‌పేట ఫ్లై ఓవర్ నిర్మాణ పనులకు 2018లోనే శంకుస్థాపన చేసినా.. 2021 వరకు పనులు మొదలు కాలేదు. అయితే 2021లో పనులు ప్రారంభించిన ఈ ఫ్లై ఓవర్ పనులను 2023 చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా అది ఇప్పటికి పూర్తయింది. మొదట రూ.216 కోట్ల అంచనా వ్యయంతో ఈ ఫ్లైఓవర్ నిర్మాణం ప్రారంభించినా.. అది కాస్తా రూ.445 కోట్లకు చేరుకుంది. ఇందులో రూ.117 కోట్లు స్ట్రెచర్ కాస్ట్ కాగా.. రూ.99 కోట్లు భూసేకరణ కోసం ఖర్చు అవుతుందని భావించారు.అయితే ఆ మార్గంలో ఉన్న రెండు వర్గాలకు చెందిన కట్టడాల పైనుంచి ఫ్లై ఓవర్ నిర్మించేందుకు వారు ఒప్పుకోలేదు. దీంతో కొంతమేర ఆ రూట్‌ను మార్చడం.. భూసేకరణ అధికంగా కావడం.. సమయం కూడా ఆలస్యం కావడంతో రూ.445 కోట్ల అంచనాతో ఈ ఫ్లైఓవర్ పనులను రివైజ్ చేశారు. ఇందులో రూ.265 కోట్లు స్ట్రెచర్ కాస్ట్.. రూ.180 కోట్లు భూసేకరణ కోసం ఖర్చు చేశారు. ఈ రూ.180 కోట్ల భూసేకరణ వ్యయంలో రూ.140 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది.ఇక ఈ అంబర్‌పేట ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే ఉప్పల్ నుంచి ఎంజీబీఎస్ వెళ్లేవారితో పాటు సిటీ నుంచి వరంగల్ హైవే వైపు వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తీరడంతో పాటు.. వారి ప్రయాణ సమయం కూడా తగ్గనుంది. గతంలో ఛే నంబర్, శ్రీరమణ జంక్షన్ల వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవి. ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే చాదర్‌ఘాట్ నుంచి సిగ్నల్ లేకుండా తగలకుండా రామాంతాపూర్, హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 8 వరకు సులువుగా చేరుకోవచ్చు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లేదా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను ప్రారంభించే అవకాశాలు ఉన్నట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ వారు హాజరుకాలేని పక్షంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డి కలిసి ప్రారంభిస్తారని సమాచారం.

## హైదరాబాద్‌లో బీదర్ గ్యాంగ్

**హైదరాబాద్ :** హైదరాబాద్ నడిబొడ్డున పోలీసులపై కాల్పులు జరిపి తప్పించుకున్న బీదర్ గ్యాంగ్ కోసం వేట కొనసాగుతోంది. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపడుతున్నారు. కాల్పులు జరిపిన నిందితులు బోర్డర్ దాటిపోకుండా కట్టడి చర్యలు చేపట్టారు. ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని చెక్ చేస్తున్నారు.బీదర్ పోలీసులపై బీదర్‌కు చెందిన నిందితులు కాల్పులు జరిపారు. బస్‌లో కాల్పులు జరపడంతో సంచలనంగా మారింది. ఇది వేరే రాష్ట్రానికి చందిన వారు అయినప్పటికి హైదరాబాద్‌లో జరగడంతో తెలంగాణ పోలీసులకు ఈ కేసు ప్రతిష్టాత్మకంగా మారిపోయింది. అందుకే బీదర్ పోలీసుల నుంచి స్టేట్‌మెంట్ తీసుకున్న పోలీసులు వారి ఇచ్చిన క్లూస్ ఆధారంగా విచారణ చేపట్టారు. కర్ణాటకలోని బీదర్‌లో ఏటీఎం వాహనంపై కొందరు దుండగులు అటాక్ చేసి నగదు మాయం చేశారు. 93 లక్షలతో ఉడాయించారు. వాళ్ల ఫోన్‌లు ట్రాప్ చేసిన పోలీసులు వారంతా హైదరాబాద్‌లో ఉన్నట్టు గుర్తించారు. అందుకే వారిని పట్టుకునేందుకు బీదర్ పోలీసులు హైదరాబాద్ వచ్చారు. అఫ్జల్ గంజ్‌లోని ఓ ట్రైవెల్స్ ఆఫీస్ వద్ద పోలీసులను చూసిన దుండగులు కాల్పులు జరిపాడు. బీదర్‌లోని శివాజీ చౌక్ మధ్యాహ్నం దోపిడీ జరిగింది. ఓ ఏటిఎంలో నగదు నింపేందుకు డబ్బులు తీసుకొస్తున్న సిబ్బందిపై ఇదే ముఠా కాల్పులు జరిపి డబ్బులు ఎత్తుకెళ్లింది. అక్కడ ఓ బైక్‌పై పారిపోయారు. ఈ కాల్పుల్లో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. మరో వ్యక్తి కూడా తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. అలా బీదర్‌లో చోరీకి పాల్పడిన దుండగులు బైక్‌పై హైదరాబాద్ వచ్చారు. వారి కదలికలను సీసీ టీవీ ఫుటేజ్ ద్వారా తెలుసుకున్న పోలీసులు వారంతా హైదరాబాద్‌లో ఉన్నట్టు తేల్చారు. తీరా వాళ్లు వచ్చి గాలింపు చర్యలు చేపడుతుంటే వారిపైనే కాల్పులు జరిపి రెండు రాష్ట్రాల పోలీసులకకు మోస్ట్ వాటెండ్‌గా మారిపోయారు. ఇదే విషయాన్ని బీదర్ పోలీసుల నుంచి స్టేట్మెంట్ తీసుకున్న హైదరాబాద్ పోలీసులు అణువణువూ గాలిస్తున్నారు. ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి మాట్లాడుతూ నిందితుల కోసం ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడంతోపాటు నాలుగు బృందాలు ఫామ్ చేసినట్టు వెల్లడించారు. అనుమానం వచ్చిన ప్రతి వాహనాన్ని గాలిస్తున్నామని అన్నారు.ఆయుధాలు అక్రమంగా అమ్మే వ్యక్తిని పట్టుకొని 24 గంటలు గడవక ముందే ఇలా కాల్పులు జరగడం పోలీసులు హై అలర్ట్ అయ్యారు.



# ఇలా చేస్తే 40 దాటినా 20 ఏళ్ల అందం మీ సొంతం!

40 ఏళ్ల తర్వాత చర్మం ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచుకోవడానికి సహజ చర్మ సంరక్షణ చాలా ముఖ్యం. బొప్పాయి, పసుపు, పెరుగు, అలోవెరా వంటి సహజ పదార్థాలు చర్మానికి మేలు చేస్తాయి. బొప్పాయి చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది. పసుపు–పెరుగు పేస్ట్ ముడతలను తగ్గిస్తుంది. అలోవెరా జెల్ చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. 40 ఏళ్ల తర్వాత సీరమ్ వాడడం, సన్‌స్క్రీన్ అప్లై చేయడం కూడా ముఖ్యం. వీటిని అనుసరించడం ద్వారా మీ చర్మం మరింత ఆరోగ్యకరంగా, కాంతివంతంగా ఉంటుంది. 40 ఏళ్ల తర్వాత యవ్వనాన్ని నిలుపుకోవడం కోసం చర్మ సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. మనం ఉపయోగించే క్రీములు, లోషన్లు, సాధారణంగా మన చర్మాన్ని కాంతివంతంగా ఉంచడానికి ఉపయోగపడుతాయి. అయితే మరింత సహజ మార్గాలను అనుసరించడమే ఎక్కువ ప్రయోజనం కలిగించవచ్చు. బొప్పాయి, పసుపు, పెరుగు, అలోవెరా వంటి సహజ పదార్థాలను ముఖంపై అప్లై చేయడం ద్వారా మన చర్మం మరింత ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంటుంది. ఈ పదార్థాల ద్వారా మన చర్మం చురుకుగా ఉంటుంది. ముడతలు తగ్గించుకుంటాయి, అందం పెరుగుతుంది. ఆ సింపుల్ చిట్కాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. బొప్పాయి, పసుపు, పెరుగు వంటి పదార్థాల సహాయంతో మన చర్మం చక్కగా, కాంతివంతంగా ఉంటుంది. బొప్పాయి ఫేస్ ప్యాక్, ప్రత్యేకంగా 40 ఏళ్లకు పైబడి ఉన్న మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. బొప్పాయిలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని పొడిబారడం, మచ్చలు, ముడతల వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతాయి. ఆపై చర్మం మృదువుగా మారడానికి, ఎక్స్‌ఫోలియేట్ అవడానికి ఈ ప్యాక్ ఉపయోగపడుతుంది. ఇది ముఖంపై నల్ల మచ్చలు, కాలేయ పదార్థాలను తొలగించడం ద్వారా ముడతలు తగ్గిస్తుంది. పసుపు, పెరుగు కలిపి ఉపయోగించడం కూడా చర్మం కోసం మంచి ఉపాయం. ఈ పేస్ట్ చర్మంపై ముడతలను తగ్గించి, ఫైన్ లైన్స్‌ను రద్దు చేస్తుంది. పసుపు యాంటీ బాక్టీరియల్ గుణాలను కలిగి ఉండి, చర్మాన్ని శుభ్రపరుస్తుంది. పెరుగు చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది, తద్వారా చర్మం మృదువుగా, కాంతివంతంగా ఉంటుంది. మీరు ఈ పేస్ట్‌ను వారానికి 1–2 సార్లు ఉపయోగిస్తే మెరుగైన ఫలితాలను పొందవచ్చు. అలోవెరా జెల్ కూడా చర్మానికి ఒక అద్భుతమైన హోం రెమెడీ. ఇది వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అలోవెరా జెల్ చర్మాన్ని తేమగా ఉంచుతుంది. పొడిబారడం, బాగా ఎక్స్ఫోలియేట్ కావడం నుండి చర్మాన్ని రక్షిస్తుంది. దీన్ని రోజూ ముఖంపై రాసుకుంటే, వృద్ధాప్య లక్షణాలు తగ్గిపోతాయి. ఇది చర్మాన్ని మెరిసేలా, ఆరోగ్యకరంగా ఉంచుతుంది. 40 ఏళ్ల తర్వాత చర్మంలో మార్పులు రావడం సహజమే. దీనిని ఎదుర్కొనేందుకు సీరమ్ ఉపయోగించడం అవసరం. రెటినోయిడ్ ఆధారిత సీరములు, చర్మం మీద కొల్లాజెన్ స్థాయిలను పెంచి, చర్మాన్ని జారుడు లేకుండా చేస్తాయి. ఇవి చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేసి చనిపోయిన కణాలను తొలగిస్తాయి. దీని ద్వారా చర్మం కొత్తగా మెరిసేలా ఉంటుంది. సీరమును చర్మ రకాన్ని దృష్టిలో పెట్టుకొని ఎంచుకోవడం మంచిది. ముఖం మీద సన్‌స్క్రీన్ తప్పనిసరిగా వాడాలి. చాలా మంది మహిళలు వయసు పెరిగే కొద్దీ సన్‌స్క్రీన్ వాడకాన్ని మర్చిపోతారు. అయితే 40 ఏళ్ల తర్వాత సన్‌స్క్రీన్ ఉపయోగించడం చాలా ముఖ్యం. సన్‌స్క్రీన్ %ఖఎ% కిరణాలు నుండి చర్మాన్ని కాపాడుతుంది. టానింగ్, మచ్చలను తగ్గించి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచే విధంగా పనిచేస్తుంది. కాబట్టి సన్‌స్క్రీన్ ను ప్రతిరోజూ తప్పక వాడాలి. ఈ చిట్కాలు పాటించడం వల్ల 40 ఏళ్ల తర్వాత కూడా మీరు యవ్వనంగా, కాంతివంతంగా కనిపించవచ్చు. ఇందులో ఇచ్చిన చిట్కాలను అనుసరించడం ద్వారా మీ చర్మం మరింత ఆరోగ్యకరంగా మారి ముడతలు, ఫైన్ లైన్స్, వృద్ధాప్య లక్షణాలను తగ్గించుకోవచ్చు.

## నెలరోజుల పాటు టీ మానేస్తే .. మన శరీరంలో జరిగేది ఇవే.. !



టీ, చాయ్... మన దేశంలో చాలా మంది దీనికి బానిసలుగా ఉన్నారు. చాలా మంది తియ్యటి, కమ్మటి, ఘుమ ఘుమలాడే టీ తాగడానికి ఇష్టపడతారు. ఉదయం నిద్రలేవగానే దాదాపు అందరూ చేసే మొదటి పని ఇదే. టీ తాగగానే ఎక్కడ లేని కొత్త ఎనర్జీ వచ్చినట్టుగా ఫిల్ అవుతుంటారు. ఆ శక్తితో రోజంతా ఉత్సాహంగా పనిచేస్తుంటారు. అయితే, ఈ టీలో అధిక మొత్తంలో చక్కెర ఉంటుంది. ఇది ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఒక నెలరోజుల పాటు టీ తాగటం మానేస్తే మీ శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయో గమనించాలని చెబుతున్నారు. ఒక నెల పాటు స్వీట్ టీ తాగకపోవడం వల్ల మీ బరువు గణనీయంగా తగ్గుతుంది. ఎందుకంటే స్వీట్ టీలో అధిక మొత్తంలో చక్కెర ఉంటుంది. ఇది శరీరంలో కేలరీలను పెంచుతుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, స్వీట్ టీలో అధిక మొత్తంలో చక్కెర ఉంటుంది, ఇది జీర్ణవ్యవస్థకు హాని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో, 1 నెల పాటు తీపి టీ తాగకపోవడం మీ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. స్వీట్ టీలో కెఫిన్ ఉన్నందున ఒక నెల పాటు స్వీట్ టీ తాగకపోవడం మీ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది అని చాలా పరిశోధన పత్రాలలో వచ్చింది. చర్మం ఆరోగ్యంగా ఉండటానికి, స్వీట్ టీ తాగడం నిషేధించబడింది ఎందుకంటే ఈ టీ చర్మంపై మొటిమలు మరియు మచ్చలను కలిగిస్తుంది. ముఖ్యంగా ఒక నెలరోజుల పాటు టీకి దూరంగా ఉండటం వల్ల మన శరీరంలో కెఫిన్ తీసుకోవడం తగ్గుతుంది. దీని వల్ల మనకు గాఢమైన , మెరుగైన నిద్ర వస్తుంది. మనలో ఆందోళన తగ్గుతుంది. మూత్రవిసర్జన ప్రభావాల కారణంగా, ఎక్కువ మొత్తంలో టీ తాగడం వల్ల మన శరీరంలో నీటి పరిమాణాన్ని తగ్గిస్తుంది. ఒక నెల పాటు తీపి టీ తాగకపోవడం వల్ల, మీరు రోజంతా శక్తితో ఉండటమే కాదు. బదులుగా, ఇది మీ పని ఉత్పాదకతను కూడా పెంచుతుంది. టీ తాగటం మానేయడం వల్ల డీహైడ్రేషన్ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. అంతే కాకుండా, టీ తాగడం వల్ల మన కణాలకు హాని కలిగించే ఫ్రీ రాడికల్స్ తగ్గుతాయి. దీని వల్ల జీర్ణ సమస్యలు, కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా ఉంటాయి. టీ అలవాటును మానేయటం వల్ల గుండెల్లో మంట, తలతిరగడం, గుండె వేగంలో హెచ్చుతగ్గులు వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. మీ చేతులు వణుకుతున్నట్లయితే, టీ తాగడం వల్ల ఈ సమస్య మరింత తీవ్రతరం అవుతాయి. ఒక వారం పాటు టీ తాగడం మానేస్తే, మీ అధిక రక్తపోటు సాధారణ స్థితికి వస్తుంది.

## ఈ స్పూన్‌తో తింటే చాలు ఇట్టే బీపీ మాయం..!

కిరిన్ అనే జపాన్ కంపెనీ ఈ టెస్ట్ బర్డ్స్ స్పూన్ని తయారుచేసింది. వీక్ ఎలక్ట్రిక్ వేవ్స్ ద్వారా ఈ స్పూన్ మన నాలుకకు మనం తినే ఆహారంలో ఉప్పు ఉన్నట్లుగా ఒక భావనను కల్పిస్తుంది. అసలు ఉప్పు వేయని వంటకాలు తిన్న, చివరికి చక్కెరను తిన్న మనం ఉప్పుతో కూడిన రుచికరమైన వంటకాన్ని తిన్న సంతృప్తి కలిగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఉప్పు పెద్ద సమస్యగా మారింది. సాల్ట్ లేకుండా వంటలు తినలేం. అలా అని సాల్ట్ ఎక్కువగా తింటే వచ్చే జబ్బుల సంఖ్య చాలా ఎక్కువే..! ఉప్పులో ఎక్కువగా ఉండే సోడియం మన శరీరంపై చూపించే ప్రభావం ప్రాణాల మీదకు తీసుకొస్తుందంటున్నారు వైద్య నిపుణులు. దానికి తోడు కొత్తగా మార్కెట్లోకి రకరకాల పేర్లతో కంపెనీలు సాల్ట్ ప్యాకెట్లను తీసుకొస్తున్నాయి. ఇలాంటి వాటితో ప్రాణాలకే ముప్పు వాటిల్లింతుందంటున్నారు డాక్టర్లు. రోజు ఐదు గ్రాముల వరకు ఉప్పు తినడం మేలు.. కానీ భారతదేశంలో ఇక్కడి స్టైల్ వంటకాల్లో కనీసం ఒక్కో మనిషి ఎనిమిది నుంచి 10 గ్రాముల ఉప్పును తీసుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలా



దేశాల్లో ఇలాంటి పరిస్థితి ఉంది. దీనివల్లే ముందుగా బ్లడ్ ప్రెషర్ పెరుగుతుంది. కడుపులో క్యాన్సర్లు, గుండె జబ్బులు, ఒబెసిటీ, మహిళలకు అయితే అధిక ఉప్పు తీసుకోవడం వల్ల ఇంకా చాలా ప్రమాదాలు ఉన్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. బీపీ రాగానే డాక్టర్ మొదటి చెప్పే మాట ఉప్పు తగ్గించమని..! కానీ ఉప్పు లేకుండా తినడం చాలామంది అలవాటు చేసుకోలేకపోతున్నారు. ఆ తర్వాత కొద్ది కాలానికి ఉప్పు లేకుండా తినడం అనే విషయాన్ని మర్చిపోతారు. అవసరమైతే ఇంకొన్ని మందు గోలీలు వేసుకుంటాం.. కానీ ఉప్పు లేకుండా తినలేము అనే స్థాయికి వచ్చేస్తున్నారు. దేశంలో రోజురోజుకు పెరుగుతున్న బీపీ పేషెంట్ల సంఖ్యకు అసలు కారణం సాల్ట్. అయితే ఈ సాల్ట్ కు విరుగుడు కనిపెట్టింది ఒక జపాన్ కంపెనీ. లాస్ వేగాస్‌లో జరుగుతున్న కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ షోలో ఈ కొత్త రకం స్పూన్ విడుదల చేశారు. ప్రతి ఏడాది కన్స్యూమర్ టెక్నాలజీ అసోసియేషన్ ప్రపంచవ్యాప్తంగా కొత్త కొత్త ఆవిష్కరణలకు ఒక వేదికను ఏర్పాటు చేస్తుంది. అది సి ఈ ఎస్. కిరిన్ అనే జపాన్ కంపెనీ ఈ టెస్ట్ బర్డ్స్ స్పూన్ని తయారుచేసింది. వీక్ ఎలక్ట్రిక్ వేవ్స్ ద్వారా ఈ స్పూన్ మన నాలుకకు మనం తినే ఆహారంలో ఉప్పు ఉన్నట్లుగా ఒక భావనను కల్పిస్తుంది. అసలు ఉప్పు వేయని వంటకాలు తిన్న, చివరికి చక్కెరను తిన్న మనం ఉప్పుతో కూడిన రుచికరమైన వంటకాన్ని తిన్న సంతృప్తి కలిగిస్తుంది. టెక్నికల్ గా నాలుకపై చిన్న చిన్న అతి సున్నితమైన నరాలు ఉంటాయి. వాటిని సూక్ష్మస్థాయిలో ఎలక్ట్రిక్ తరంగాలకు గురి చేయడం ద్వారా ఉప్పు రుచి నాలుకకు తగులుతుంది. ఇలా ఆహారంలో ఉప్పు లేకున్నా, ఉప్పు రుచితో తిన్నామన్న అనుభూతిని కలిగిస్తుంది. సైన్స్ ను ఉపయోగించి ఈ టెస్ట్ బర్డ్ స్పూన్ ని తయారు చేసింది ఈ జపాన్ కంపెనీ. ఇది బ్యాటరీతో పనిచేస్తుంది. ఇందులో నాలుగు రకాల సెట్టింగ్లు ఉంటాయి. మన అభిరుచికి తగ్గట్లుగా ఎంత ఉప్పు తినాలనుకుంటే ఆ సెట్టింగ్ లో పెట్టుకోవచ్చు. ఎలాంటి ప్రమాదం లేదని జపాన్ డాక్టర్స్ అసోసియేషన్ కూడా దీన్ని సర్టిఫై చేశారు. అంతేకాదు ఇది ఉపయోగించడం వల్ల ఉప్పు లేకుండా వంటలు తిని ఆరోగ్యంగా కూడా తయారవ్వచ్చు. ఇండియా మార్కెట్లో ఇంకా రిలీజ్ అవ్వడానికి రెండు మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉంది. ఇప్పటికీ జపాన్ అమెరికా మార్కెట్లో వచ్చేనెల రిలీజ్ చేయడానికి కంపెనీ సిద్ధమవుతుంది. అయితే ఈ టెస్ట్ బర్డ్స్ స్పూన్ ధర ఇండియన్ కరెన్సీలో 10,000 రూపాయలు. ధర కాస్త ఎక్కువైనా ఉపయోగాలు మాత్రం చాలా ఉన్నాయి.

## బిజినెస్

### చిన్న మొక్కలు పెంచండి..
### నెలకు రూ. 40 వేలకుపైగా సంపాదించండి



ప్రస్తుత రోజుల్లో అనేక మంది వారి ఇళ్లల్లో పచ్చదనాన్ని పెంచుకోవడానికి ఇష్టపడుతున్నారు. ఈ క్రమంలో కొత్త మార్గాలను అన్వేషిస్తూ చిన్న మొక్కలు, చెట్లను కొనుగోలు చేసి ఇంట్లో పెంచుకుంటున్నారు. ఇలా మొక్కలు పెంచుకోవడం వల్ల వారి ఇళ్లు మరింత ఆకర్షణీయంగా మారడంతోపాటు మొక్కల ద్వారా ఆక్సిజన్ కూడా లభిస్తుంది. ఈ మొక్కలు వారి ఇంట్లో కాంతి, స్వచ్ఛతను పెంచుతాయి.

**ఒత్తిడిని తగ్గించడానికి కూడా...**

ఇంట్లో వాతావరణాన్ని ఆరోగ్యకరంగా ఉంచడానికి, గాలి శుద్ధీకరణలో సహాయపడతాయి. ఒత్తిడిని తగ్గించడానికి కూడా చిన్న మొక్కలు చాలా బాగా పని చేస్తాయి. దీంతో అనేక మంది నగరవాసులు చిన్న మొక్కలు పెంచుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఈ చిన్న మొక్కల ద్వారా బిజినెస్ కూడా చేయవచ్చు. దీని ద్వారా నెలకు 40 వేలకుపైగా సంపాదించే అవకాశం ఉంది. అది ఎలా అనేది ఇక్కడ తెలుసుకుందాం.

**చిన్న కూండీలతోపాటు**

ఈ వ్యాపారం చేసేందుకు మీరు చిన్న మొక్కల విత్తనాలను కుండీలలో నాటి పెంచాల్సి ఉంటుంది. ఈ క్రమంలో మార్కెట్లో డిమాండ్ ఉన్న హౌస్ ప్లాంట్స్, సుక్యులెంట్స్, మినీ చెట్లు వంటి అనేక అరుదైన మొక్కల విత్తనాలను తీసుకొచ్చి పెంచితే వాటిని అమ్ముకునేందుకు సిద్ధం చేసుకోవచ్చు. దీనికోసం మీరు చిన్న కూండీలతోపాటు మట్టి, విత్తనాలను సేకరించాల్సి ఉంటుంది. దీని కోసం మీరు హెూల్ సేల్ విధానంలో కుండీలను తెచ్చుకుంటే తక్కువ ధరకు లభిస్తాయి. లేదా ప్లాస్టిక్ ఖాళీ వాటర్ బాటిల్స్ సేకరించి వాటిని కుండీలుగా తయారు చేసుకున్నా కూడా మీకు ఖర్చు మరింత తగ్గుతుంది. ఈ వ్యాపారాన్ని మీరు ఎక్కడైనా ప్రారంభించవచ్చు. మీకు 20 చిన్న కుండీలు పట్టే స్థలం ఉంటే సరిపోతుంది. కానీ మొక్కలను పెంచే ప్రాంతం సూర్యరశ్మి పడే విధంగా ఉండాలి. పెంట్ హౌస్ లాంటివి ఉండే ప్రాంతం మరింత సౌకర్యంగా ఉంటుంది. ఈ క్రమంలో మీరు పెరిగిన చిన్న మొక్కలను మార్కెట్లో అమ్మడం ద్వారా లాభాలను గడించవచ్చు. ఇలాంటి మొక్కలను మార్కెట్లో సాధారణంగా కనీసం రూ.100 నుంచి రూ. 500 వరకు సేల్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఉదాహరణకు మీరు రోజుకు 200 రూపాయల మొక్కలను 10 అమ్మినా కూడా మీకు నెలకు రూ. 40 వేలకుపైగా లాభం వచ్చే అవకాశం ఉంది.

**మార్కెటింగ్ ద్వారా..**

మీకు ఆసక్తి ఉంటే మరిన్ని ఎక్కువ మొక్కలను పెంచి మార్కెట్లో సేల్ చేస్తే మరింత లాభం వస్తుంది. పెంచిన మొక్కల మార్కెటింగ్ కోసం మీరు ఆన్లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో మొక్కలపై వీడియోలను తీయవచ్చు. సోషల్ మీడియాలో ఈ మొక్కల గురించి పోస్టులు కూడా చేయవచ్చు. దీంతోపాటు వర్క్‌షాప్స్ నిర్వహించడం, అలాగే కస్టమర్లకు ప్రత్యేకమైన ఆఫర్లు అందించడం ద్వారా వ్యాపారాన్ని మరింత విస్తరించుకోవచ్చు.

# యూఎస్ డాలర్ బలోపేతం

## భారత్ ఈక్విటీ మార్కెట్ల నుంచి రూ.44,396 కోట్ల ఉపసంహరణ..!

దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) ఈ నెలలో రూ.44,396 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు. దేశీయంగా కార్పొరేట్ సంస్థల తృతీయ త్రైమాసిక ఆర్థిక ఫలితాలు బలహీనంగా ఉంటాయన్న అంచనాల మధ్య అమెరికా డాలర్, యూఎస్ బాండ్లు బలోపేతం కావడంతో విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు ఉపసంహరిస్తున్నారు. గత నెలలో రూ.15,446 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టారు. దేశీయ, అంతర్జాతీయ ఒడిదొడుకుల నేపథ్యంలో విదేశీ ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలహీన పడింది. మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ ఇండియా మేనేజర్ రీసెర్చ్- అసోసియేట్ డైరెక్టర్ హిమాన్షు శ్రీవాత్సవ స్పందిస్తూ 'ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం కొనసాగుతున్నా కొద్దీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు ఉపసంహరిస్తూనే ఉంటారు. ఆర్థిక వృద్ధిరేటుపై అనిశ్చితి, బలహీన ఆర్థిక ఫలితాలు దీనికి దోహద పడతాయి' అని వ్యాఖ్యానించారు. ఈ నెల 17 వరకూ ఎఫ్‌పీఐలు రూ.44,396 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఈ నెల రెండో తేదీ మినహా ఎఫ్‌పీఐలు నిత్యం ఈక్విటీ మార్కెట్లలో షేర్లు విక్రయిస్తూనే ఉన్నారు. జియోజిత్ ఫైనాన్సియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్‌వెస్ట్‌మెంట్ స్ట్రాటర్జిస్ వీకే విజయకుమార్ మాట్లాడుతూ 'అమెరికా డాలర్ బలోపేతం కావడం, యూఎస్ బాండ్ల విలువ పెరగడం వల్ల ఎఫ్‌పీఐలు నిత్యం ఈక్విటీ మార్కెట్లలో వాటాలను విక్రయించడానికి కారణం. యూఎస్ డాలర్ ఇండెక్స్ 109 ఎగువన, పదేండ్ల గడువు గల యూఎస్ బాండ్ల విలువ 4.6 శాతం వృద్ధి చెందడం వల్లే భారత్ వంటి అత్యంత ఖర్చుతో కూడుకున్న మార్కెట్ నుంచి ఎఫ్‌పీఐలు వాటాలను ఉపసంహరించడానికి కారణం' అని చెప్పారు.




యూఎస్ బాండ్లు ఆకర్షణీయంగా ఉండటంతో డెట్ మార్కెట్ నుంచి కూడా ఎఫ్‌పీఐలు నిధులు ఉపసంహరిస్తున్నారు. డెట్ మార్కెట్లో సాధారణ పరిమితి రూ.6,176 కోట్ల నుంచి ఎఫ్‌పీఐలు రూ. 4,848 కోట్లు ఉపసంహరించారు. దేశీయంగా వినియోగం వృద్ధి చెందడంతోపాటు మౌలిక వసతుల ప్రాజెక్టులపై పెరుగుతున్న పెట్టుబడులు, జీడీపీ వృద్ధి, కార్పొరేట్ త్రైమాసిక ఆర్థిక ఫలితాల్లో వృద్ధి ఉంటే దేశీయ మార్కెట్లోకి ఎఫ్‌పీఐ పెట్టుబడులు వస్తాయని వాటర్ ఫీల్డ్ అడ్వైజర్స్ లిస్టెడ్ ఇన్వెస్ట్‌మెంట్స్ సీనియర్ డైరెక్టర్ విపుల్ భోవర్ అంచనా వేశారు. విదేశీ ఇన్వెస్టర్లు దేశీయ మార్కెట్లలో పెట్టుబడులపై ఆచితూచి స్పందించే వైఖరి అనుసరిస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకూ కేవలం రూ.427 కోట్ల విదేశీ పెట్టుబడులు మాత్రమే వచ్చాయి. గతేడాది రూ.1.71లక్షల కోట్ల ఎఫ్‌పీఐ పెట్టుబడులు వచ్చాయి. అమెరికా, బ్రిటన్, ఈయూ వంటి కేంద్రీయ బ్యాంకులు వడ్డీరేట్లు పెంచిన 2022లో దేశీయ మార్కెట్ల నుంచి రూ.1.21లక్షల కోట్ల పెట్టుబడులను ఎఫ్‌పీఐలు ఉపసంహరించారు.

# ఇన్ఫీ టీసీఎస్‌లకు భారీ లాస్

## టాప్-10 సంస్థల్లో ఆరింటి ఎం-క్యాప్ రూ.1.71లక్షల కోట్లు ఆవిరి!

గతవారం దేశీయ స్టాక్‌మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈలోని టాప్-10 సంస్థల్లో ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 1.71,680.42 కోట్లు ఆవిరైంది. ఐటీ దిగ్గజాలు ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) భారీగా నష్టపోయాయి. గతవారం బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 759.58 పాయింట్లు (0.98శాతం), ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 228.3 పాయింట్లు (0.97 శాతం) నష్టంతో ముగిశాయి. బీఎస్ఈ-10 సంస్థల్లో ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసె (టీసీఎస్), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, ఐసీఐసీఐ బ్యాంకు, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ పతనమైంది. మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీ ఎయిర్‌టెల్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) లాభ పడ్డాయి. ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.62,948.4 కోట్ల నుంచి రూ.7,53,678.38 కోట్లకు పతనమైంది. ఇన్ఫోసిస్ డిసెంబర్ త్రైమాసికం ఆర్థిక ఫలితాలు వెల్లడించిన తర్వాత శుక్రవారం ట్రేడింగ్‌లో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు ప్రాధాన్యం ఇవ్వడంతో ఇన్ఫోసిస్ షేర్లు దాదాపు ఆరు శాతం నష్టపోయాయి. టీసీఎస్ ఎం-క్యాప్ రూ.50,598.95 కోట్లు పతనమై రూ.14,92,714.37 కోట్లకు చేరుకుంది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.20,605.92 కోట్లు కోల్పోయి రూ.5,53,152.52 కోట్లతో సరిపెట్టుకున్నది. ఐసీఐసీఐ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.16,005.84 కోట్ల నష్టంతో రూ.8,65,495.17 కోట్లకు పడిపోయింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎం-క్యాప్ రూ.15,640.8 కోట్ల నష్టంతో రూ.12,51,799.81 కోట్లకు చేరుకుంది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.5,880.51 కోట్లు కోల్పోయి రూ.5,50, 702.93 కోట్లకు పరిమితమైంది. మరోవైపు, రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.79,773.34 కోట్ల వృద్ధితో రూ.17,60,967.69 కోట్లకు పెరిగింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ.18,697.08 కోట్లు పుంజుకుని రూ.6,81,930.22 కోట్లకు చేరుకుంది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఎం-క్యాప్ రూ.9,993.5 కోట్లు పెరిగి రూ.5,40,724.05 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ.7,080.98 కోట్లు పెరిగి రూ. 9,27,014.97 కోట్లకు చేరింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ అతిపెద్ద సంస్థగా నిలిచింది. తర్వాతీ స్థానాల్లో టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హెచ్‌యూఎల్, ఐటీసీ, ఎల్ఐసీ నిలిచాయి.





## స్పోర్ట్స్

## ధోని, కోహ్లీ చేయలేదు..
# 17 ఏళ్ల తర్వాత రోహిత్ సై

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మళ్లీ బ్యాట్ పట్టుకున్నాడు. కాళ్లకు ప్యాడ్స్ కట్టుకున్నాడు. హెల్మెట్ నెత్తిన పెట్టుకొని అందులోని నుంచి బౌలర్లను ఉరిమి చూస్తున్నాడు. చేతికి గ్లౌజ్ వేసుకొని బ్యాట్‌ను ఝుళిపిస్తున్నాడు. డిఫెన్స్‌ను మెరుగుపర్చుకుంటూనే.. తనదైన స్ట్రోక్‌ప్లేతో ఆకట్టుకుంటున్నాడు. బౌలింగ్‌కు దిగిన ప్రతి బౌలర్‌ను బాదిపారేస్తున్నాడు. ముంబై జట్టు ప్రాక్టీస్ సెషన్స్‌లో ఇదే హైలైట్‌గా మారింది. ఆ టీమ్ తరఫున బరిలోకి దిగేందుకు రెడీ అవుతున్నాడు హిట్‌మ్యాన్. 17 ఏళ్లలో దిగ్గజ సారథి మహేంద్ర సింగ్ ధోని, కింగ్ విరాట్ కోహ్లీ చేయని పని రోహిత్ చేస్తున్నాడు. అదేంటో ఇప్పుడు చూద్దాం..

**అడుగు దూరంలో..!**

రంజీ క్రికెట్ ఆడేందుకు సిద్ధమవుతున్నాడు రోహిత్ శర్మ. ముంబై జట్టు ట్రెయినింగ్ సెషన్‌లో జాయిన్ అయిన హిట్‌మ్యాన్ తీవ్రంగా చెమటోడ్చుతున్నాడు. అసలే ఫామ్ కోల్పోయి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సిరీస్‌ల్లో దారుణ ప్రదర్శనలతో తీవ్ర విమర్శలపాలయ్యాడు. దీనికి తోడు రిటైర్మెంట్, కొత్త కెప్టెన్ అంటూ టీమిండియా గురించి, అలాగే రోహిత్ కెరీర్‌పై అనేక రూమర్స్ పుట్టుకొస్తున్నాయి. వీటన్నింటికీ ఒక్క పెర్ఫార్మెన్స్‌తో సాలిడ్ ఆన్సర్ ఇవ్వాలని అతడు డిసైడ్ అయ్యాడు. రంజీల్లో అదరగొట్టి తన బ్యాట్ పవర్ తగ్గలేదని ప్రూవ్ చేసే పనిలో పడ్డాడు. ఇదే క్రమంలో అరుదైన ఘనతకు అడుగు దూరంలో నిలిచాడు. 17 ఏళ్ల తర్వాత రంజీ మ్యాచ్ ఆడనున్న టీమిండియా కెప్టెన్‌గా రోహిత్ నిలవనున్నాడు.





**బీసీసీఐ నిబంధన!**

జమ్మూ కశ్మీర్‌తో మ్యాచ్‌కు రెడీ అవుతున్నాడు రోహిత్. ఈ మ్యాచ్‌తో దశాబ్దంన్నర తర్వాత రంజీ క్రికెట్ ఆడిన భారత సారథిగా అతడు నిలవనున్నాడు. లెజెండ్ ధోని, మాజీ కెప్టెన్ కోహ్లీ గత 17 ఏళ్లలో రంజీల్లో ఆడలేదు. మూడు ఫార్మాట్లలో ఆడుతూ బిజీగా ఉండటం, ఐపీఎల్‌లోనూ ఆడాల్సి రావడం, మధ్యలో రెస్ట్ తీసుకోవడం.. తదితర కారణాల వల్ల వాళ్లిద్దరూ దేశవాళీలకు దూరమయ్యారు. అయితే బ్యాటర్ల ఫెయిల్యూర్, టీమ్ వైఫల్యాలను దృష్టిలో పెట్టుకొని అందుబాటులో ఉన్న ప్రతి ప్లేయర్ డొమెస్టిక్ క్రికెట్ ఆడాల్సిందేనంటూ ఇటీవల కఠినమైన నిబంధన తీసుకొచ్చింది బీసీసీఐ. దీంతో హిట్‌మ్యాన్ రంజీ బరిలో దిగేందుకు సన్నద్ధమవుతున్నాడు.

## చాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ ఫామ్‌లోకి వస్తడు.. దంచికొడుతడు : సురేశ్ రైనా

ఇటీవల పేలవమైన ఫామ్‌తో ఇబ్బందులుపడుతున్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ త్వరలో జరిగే చాంపియన్స్ ట్రోఫీ లో భారీగా పరుగులు సాధించి మళ్లీ ఫామ్‌లోకి వస్తాడని మాజీ క్రికెటర్ సురేశ్ రైనా ఆశాభావం వ్యక్తం చేశాడు. 2019 ప్రపంచకప్ తరహాలోనే బ్యాట్‌తో విశ్వరూపం చూపిస్తాడని పేర్కొన్నాడు. రైనా ఓ స్పోర్ట్స్ చానెల్‌తో మాట్లాడుతూ.. దుబాయి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సూర్యకుమార్ తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డాడు. చాంపియన్స్ ట్రోఫీ కోసం 15 మంది సభ్యులతో భారత జట్టును శనివారం బీసీసీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో సూర్య కుమార్ యాదవ్, ఫాస్ట్ బౌలర్‌కు మహ్మద్ సిరాజ్‌కు చోటు దక్కలేదు. ఈ క్రమంలో రైనా మాట్లాడుతూ సూర్య కుమార్ 360 డిగ్రీస్ ప్లేయర్ అని.. మ్యాచ్ ఏ దశలోనైనా ఓవర్‌కు తొమ్మిది పరుగులు చేయగలడని చెప్పాడు. బ్యాట్‌తో విభిన్నంగా ప్రత్యర్థి జట్టుపై ఆధిపత్యం ప్రదర్శించగలడని.. సూర్యకుమార్ ఉంటే ఎక్స్ ఫ్యాక్టర్‌గా ఉండేవాడని తెలిపాడు. ఇప్పుడు ఆ బాధ్యత అంతా ఫామ్‌లో లేని టాప్-3 బ్యాట్స్‌మెన్‌పైనే ఉంటుందని చెప్పాడు. ఇక హైదరాబాదీ బౌలర్ మహ్మద్ సిరాజ్‌ను జట్టులోకి తీసుకోవాలని మాజీ క్రికెటర్ సూచించాడు. జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై ఇంకా సందేహాస్పదంగా ఉందని.. షమీ తిరిగి వచ్చినా సిరాజ్‌ను ఎంపిక చేస్తే బాగుండేదని చెప్పారు.




ఇప్పటికీ సిరాజ్ జట్టులో చోటు సంపాదించగలడని నమ్ముతున్నానని చెప్పాడు. బుమ్రా ఫిట్ కాకపోతే సిరాజ్ జట్టులోకి వచ్చేందుకు అవకాశం ఉందని భావిస్తున్నట్లు తెలిపాడు. హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్ ఇద్దరూ డెత్ ఓవర్లలో బౌలింగ్ చేయగలరని పేర్కొన్నాడు. బుమ్రా లేకపోతే సిరాజ్ బెస్ట్ చాయిస్‌గా తెలిపాడు. శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించడంపై రైనా స్పందించాడు. ఈ నిర్ణయాన్ని విజనరీ స్టెప్‌గా అభివర్ణించాడు. భారత క్రికెట్‌లో సూపర్‌స్టార్ అని.. వన్డేల్లో అద్భుతంగా రాణించాడని ప్రశంసించాడు. యువ ఆటగాడిని ఎలా తీర్చిదిద్దాలో.. గిల్ జట్టుకు ఏం చేయగలడో రోహిత్‌కు తెలుసునని చెప్పాడు. రోహిత్ నేతృత్వంలోని జట్టుకు చాంపియన్స్‌గా నిలిచే సామర్థ్యం ఉందని రైనా తెలిపాడు. దుబాయిలోని పిచ్ కొంచెం నెమ్మదిగా ఉంటుందని.. కానీ, మా జట్టుకు ఏ పరిస్థితిలోనైనా గెలవగల సామర్థ్యం ఉందని స్పష్టం చేశాడు.

### చాంపియన్స్ ట్రోఫీలో ఆడేది
### 2023 ప్రపంచకప్ జట్టే..!
### మారింది నలుగురు ప్లేయర్స్ మాత్రమే సుమీ..!




ఏడాది ఫిబ్రవరిలో జరుగనున్న చాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ రోహిత్ శర్మ శనివారం ముంబయిలో 15 మంది సభ్యుల జట్టును ప్రకటించారు. అయితే, ఇందులో పెద్దగా మార్పులేమీ కనిపించలేదు. దాదాపు 2023లో జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో పాల్గొన్న జట్టు సభ్యులే ఉన్నారు. కొత్తగా నలుగురి ఆటగాళ్లను తప్పించి.. వారి స్థానంలో మరో నలుగురికి స్థానం కల్పించింది. ఈ నలుగురిలో ఇద్దరు కొత్తగా ఐసీసీ వన్డే టోర్నీలో ఆడనున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఎంపికైన జట్టులో వన్డే ప్రపంచ కప్ జట్టులో ఉన్న కెప్టెన్ రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ, రవీంద్ర జడేజా ఉన్నారు. కొత్తగా వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్ చేరారు. ఈ నలుగురికి ఇదే తొలి చాంపియన్స్ ట్రోఫీ కావడం విశేషం. అయితే, అర్ష్‌దీప్, పంత్ ఇంతకు ముందు ఐసీసీ టోర్నీల్లో ఆడిన అనుభవం ఉంది. కానీ, యశస్వి జైస్వాల్, వాషింగ్టన్ సుందర్‌కు ఇదే మొదటి ఐసీసీ టోర్నీ. 2023 వన్డే ప్రపంచ కప్ జట్టులో, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్ స్థానాల్లో ఈ నలుగురికి చోటు దక్కింది. హార్దిక్ గాయం కారణంగా దూరం కాగా.. శార్దూల్ ఠాకూర్‌కు అవకాశం వచ్చింది.

**వరుసగా మూడోసారి..**

కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వరుసగా మూడో చాంపియన్స్ ట్రోఫీ ఆడుతున్నారు. 2013లో టీమిండియా చాంపియన్స్ ట్రోఫీని నెగ్గింది. ఆ జట్టులోనే ఈ ముగ్గురు సైతం ఉన్నారు. టీమిండియా 2017లోనూ చాంపియన్స్ ట్రోఫీలో ఫైనల్‌కు చేరిన జట్టులోనూ ముగ్గురు ఉన్నారు. తాజాగా ఈ ఏడాది జరుగనున్న ఐసీసీ ఈవెంట్‌లోనూ ఆడనున్నారు. వీరితో పాటు ప్రస్తుత జట్టులో చాంపియన్స్ ట్రోఫీ ఆడిన అనుభవం ఉన్న ఏకైక ఆటగాడు హార్దిక్ పాండ్యా మాత్రమే. హార్దిక్ 2017 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టులో ఉన్నాడు. మిగతా 11 మంది ఆటగాళ్లు తొలిసారిగా చాంపియన్స్ ట్రోఫీ ఆడబోతున్నారు.

# భారీ ప్లాన్‌తో వస్తోన్న విజయ్ కనకమేడల

## స్టన్నింగ్‌గా భైరవం టీజర్ అప్‌డేట్ లుక్

ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ప్రాజెక్ట్ భైరవం బెల్లంకొండ శ్రీనివాస్ నారా రోహిత్ మంచు మనోజ్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. అదితీశంకర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. భైరవం నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ఫస్ట్ లుక్ పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. తాజాగా టీజర్ అప్‌డేట్ పోస్టర్ వదిలారు.

భైరవం టీజర్‌ను జనవరి 20న అమీర్‌పేట్‌లోని ఏఏఏ సినిమాస్‌లో లాంచ్ చేయబోతున్నట్టు ప్రకటిస్తూ.. కొత్త లుక్ విడుదల చేశారు. మనోజ్, బెల్లంకొండ, నారా రోహిత్ ఒకే ఫార్మాట్‌లో సీరియస్ లుక్‌లో కనిపిస్తూ టీజర్‌పై అంచనాలు అమాంతం పెంచేస్తున్నారు. ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించాడు. ఈ చిత్రంలో మనోజ్ గజపతిగా కనిపించనుండగా.. నారా రోహిత్ వరద పాత్రలో కనిపించబోతున్నాడు.

థ్రిల్లింగ్ యాక్షన్ ప్యాక్డ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న భైరవంలో మంచు మనోజ్, నారా రోహిత్, బెల్లంకొండ పాత్రలు మాస్ అప్పీల్‌తో ఉండబోతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన లుక్స్, తాజా పోస్టర్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. ఈ మూవీని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తుండగా.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు.






## వై.ఎస్ వివేకానంద రెడ్డి మర్డర్‌పై

# 'హత్య' మూవీ

దివంగత నాయకుడు, మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి మర్డర్‌కి సంబంధించి ఓ చిత్రం రాబోతుంది. ఇప్పటికే వైఎస్ వివేకానంద రెడ్డి జీవిత కథ ఆధారంగా వివేకం అనే వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన హత్యకు సంబంధించి వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కిస్తున్నారు మేకర్స్. హత్య అంటూ రాబోతున్న ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. వైఎస్ వివేకా రాజకీయ, కుటుంబ నేపథ్యం, ఆయన హత్యకు ముందు వెనుక జరిగిన పరిణామాలతో ఈ చిత్రం తెరకెక్కినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. కాగా ఈ సినిమాను జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. శ్రీవిద్య బసవ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను ఎస్ ప్రశాంత్ రెడ్డి నిర్మిస్తున్నాడు. ధన్య బాలకృష్ణ రవి వర్మ, పూజా రామచంద్రన్, బిందు చంద్రమౌళి, శ్రీకాంత్ అయ్యంగార్, రఘునాథ్ రాజు, శివాజీ రాజా తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# చిరంజీవి తర్వాత వెంకటేష్..

సీనియర్ హీరోలలో చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ ఇండస్ట్రీకి నాలుగు మూల స్తంభాలుగా చెబుతారు. అయితే ఈ నలుగురిలో చిరు మాత్రమే ఓ అరుదైన రికార్డును అందుకోగా, తాజాగా ఆ జాబితాలోకి వెంకటేష్ ఎంట్రీ ఇచ్చాడు. బాలకృష్ణ, నాగార్జున ఇంకా ఆ రికార్డును అందుకోకపోవడం గమనార్హం. వాస్తవానికి తన యాక్టింగ్ తో క్లాస్ తో కన్నీళ్లు, మాస్ తో విజిల్స్ వేయించే వెంకీ మామ ఈ రికార్డు అందుకోవడంలో ఎలాంటి అనుమానం లేదు. ఇంతకీ ఆ రికార్డు ఏంటంటే.. టాలీవుడ్ నుండి సీనియర్ హీరోలలో రూ. 200 కోట్ల బాక్సాఫీస్ క్లబ్ లోకి అడుగుపెట్టింది కేవలం చిరంజీవి మాత్రమే. ఆయన సైరా నరసింహారెడ్డి మూవీ ప్రపంచ వ్యాప్తంగా 244 కోట్లు, వాల్తేర్ వీరయ్య 232 కోట్లతో రెండు సార్లు ఈ అరుదైన రికార్డును అందుకున్నాయి. ఆ తర్వాత ఇంకా ఏ సీనియర్ హీరో ఈ ఫీట్ ని అందుకోలేకపోయారు. మాస్ పల్స్ బాగా తెలిసిన బాలకృష్ణ కూడా ఈ రికార్డును సాధించలేకపోయాడు. ఆయన వీర సింహారెడ్డి రూ. 132 కోట్లు, అఖండ రూ. 132 కోట్లతో హయ్యెస్ట్ గ్రాసర్స్ గా నిలిచాయి. నాగార్జున ఈ రికార్డులకు చాలా దూరంలో ఉన్నాడు. కానీ ఈ సంక్రాంతి విన్నర్ వెంకీ మామ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో సరికొత్త రికార్డు నెలకొల్పాడు. సినిమా టైమింగ్‌లు బాలయ్య రికార్డులను చెరిపేస్తూ.. వెంకటేష్ రూ. 200 కోట్ల క్లబ్ లోకి అడుగు పెట్టనున్నాడు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ఐదు రోజుల్లోనే రూ. 161 కోట్లు కొల్లగొట్టింది. మరో వారం రోజుల్లో ఈ సినిమా రూ. 200 కోట్లు క్రాస్ చేయడం కేక్ వాక్ అంటున్నారు ట్రేడ్ పండితులు. దీంతో చిరు తర్వాత రూ. 200 కోట్ల క్లబ్ లోకి ఎంటర్ కానున్న రెండో సీనియర్ హీరోగా వెంకటేష్ రికార్డ్ సాదించనున్నాడు.



# స్కూల్ టీచర్‌పై నాకు క్రష్ ఉండేది

**- మీనాక్షి చౌదరి**

నటి మీనాక్షి చౌదరి ఈ మధ్య వరుసగా హిట్లు అందుకుంటుంది. గతేడాది విజయ్ గోట్, లక్కీ భాస్కర్‌తో హిట్లు అందుకున్న ఈ భామ తాజాగా సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన ఈ సినిమాను అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ సందర్భంగా మూవీ సక్సెస్‌కి సంబంధించి ఇంటర్వ్యూ నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. తనకు స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని చెప్పుకోచ్చింది. మనందరికీ స్కూల్ లేదా కాలేజీ టైంలో క్రష్ ఉంటుందని.. ఇది అబ్బాయిలకే కాదు అమ్మాయిలకు కూడా ఇలా ఉంటుంది. నాకు కూడా నా స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని అతడంటే చాలా ఇష్టమని మీనాక్షి తెలిపింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com